## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



2లో..


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 25, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


# అయ్యో అంజన్నా..

## కొండగట్టు అంజన్న ఆలయంలో అగంతకుల చొరబాటు

- గర్భగుడిలో 15 కిలోల వెండి వస్తువుల దొంగతనం
- మాస్కులు ధరించి పక్కా స్కెచ్‌తో దోపిడికి పాల్పడ్డ ముగ్గురు ఆగంతకులు
- ఆలయ చరిత్రలోనే మొదటి చోరీ
- దోపిడీ ముఠా కోసం రంగంలోకి 10 పోలీసు బృందాలు

2 లో..



మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అపచారం జరిగింది. గురువారం అర్ధరాత్రి 1.20 ప్రాంతంలో కొండగట్టు అంజన్న ఆలయంలో ముగ్గురు దుండగులు చొరబడి దోపిడికి పాల్పడ్డ సంఘటన సంచలనం చెలరేగుతుంది. నిత్యం 60కి పైగా సిసి కెమెరాలు నిఘా, పోలీస్ సెక్యూరిటి కళ్ళు గప్పి అగంతకులు మాస్కులు ధరించి అర్ధరాత్రి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన సంఘటన ఆలయ చరిత్రకే మసక బారినట్లు అయింది. ఆలయ చరిత్రలో ఎన్నడు ఇటువంటి ఘటన చోటు చేసుకోలేదు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు సిబ్బంది ఆలయం తెరిచేందుకు వెళ్ళగా బేతాళ స్వామి ఆలయంకు ఎదురుగా ఉన్న ఆలయ ఉత్తర ద్వారం తలుపుల తాళాలు పగలగొట్టి గర్భగుడిలో తలుపులు తాళాలు బద్దలు కొట్టి గర్భగుడిలో విలువైన వెండి వస్తువులు చోరికి గురైనట్లు గుర్తించారు.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది



16వ పేజీలో...

- వృత్తిలో అధికార యంత్రాంగం నిర్వీర్యం
- పోలీసు వ్యవస్థ అధికార పార్టీ నాయకులకు దాసోహం
- త్వరలో ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు
- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాలనా యంత్రాంగం నిర్వీర్యం అయిపోయిందనీ, ఒక్క పోలీస్ వ్యవస్థ మాత్రమే పనిచేస్తూ అధికార పార్టీ నాయకులను దాసోహం అంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇటీవల మున్సిపల్ చెర్‌పర్సన్ పదవికి, దాంతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కౌన్సిల్ పదవికి రాజీనామా చేసిన డా.భోగ శ్రావణిని బిజెపి నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ శుక్రవారం జగిత్యాలలోని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

## ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రొఫార్మా 1 కింద వివరాలు సేకరించిన భూములు క్రమబద్ధీకరణకు పరిశీలన
- 51.86లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షల నిర్వహణ
- ప్రిస్క్రిప్షన్ కళ్ల అద్దాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ



2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మున్సిపల్ స్పెలష చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జిఓల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.





# అయ్యో అంజన్నా..

మొదటి పేజీ తరువాయి...

వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో జగిత్యాల డీఎస్‌పి ప్రకాష్ ఆధ్వర్యంలో మల్యాల సిఐ రమణమూర్తి, ఎస్ఐ చిరంజీవిలు సంఘటన స్థలానికి చేరుకుని ఆలయ ద్వారాలను మూసివేసి చోరీ జరిగిన వివరాలను సేకరించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంని రంగంలోకి దింపారు. అయితే దుండగులు ఆలయంలోని గర్భగుడిలో శ్రీ స్వామివారి మూల విగ్రహాలను ముట్టుకోకుండానే పక్కనే ఉన్న వెండి తోరణం, నాలుగు శతగోపాలు, రామరక్షా కిరీటాలు శ్రీ స్వామి వారి గొడుగు ఆలయానికి ముందు అమర్చిన తాపాడాలతో పాటు మరికొన్ని వెండి వస్తువులను దోపిడికి పాల్పడినట్లు గుర్తించారు. ఆయా వెండి వస్తువులు సుమారు 15 కిలోలు ఉంటాయని దాని విలువ సుమారు 9 లక్షలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆలయంలో చోరీ సంఘటన అనంతరం పోలీసులు భక్తులను ఆలయంలోకి అనుమతించకపోవడం వల్ల ఉదయం 6 గంటల నుండి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లోనే పడిగాపులు కాశారు. కాగా జరిగిన సంఘటనపై వారు ఆందోళనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయంలోని స్వామి వారికే భద్రత లేకుంటే సామాన్య భక్తులకు భద్రత ఎలా కల్పిస్తారని వారు మండిపడ్డారు. ఇదిలా ఉండగా కొండపైన ఆలయ భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఒక ఎస్ఐ, నలుగురు హోంగార్డులు, 8 మంది సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే భద్రత విధులు నిర్వహిస్తున్నారు. పైగా అవుట్ పోస్ట్ వద్ద ఆలయంలో ఏర్పాటు చేసిన సుమారు 60 సిసి కెమెరాలకు సంబంధించి కంట్రోల్ సిస్టం కూడా మల్యాల ఎస్ఐ పోలీస్ స్టేషన్‌తో పాటు హైదారాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం కూడా జరిగింది. ఇన్ని ఏర్పాట్లు ఉన్నప్పటికి ఆగంతకులు రెక్కి నిర్వహించి ఈ దారుణానికి పాల్పడినట్లు భావిస్తున్నారు. పవిత్రమైన కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న క్షేత్రానికి పది రోజుల క్రితమే సిఎం కేసీఆర్ కూడా వచ్చి దర్శించుకుని వరాల జల్లు కురిపించారు. ఆలయ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న క్రమంలో అంజన్న ఆలయ చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా ఏకంగా ఆలయ గర్భగుడిలో దోపిడి దుండగులు ప్రవేశించి దొంగతనానికి పాల్పడడం పోలీసులకు సవాల్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా దుండగులు 30, 35 ఏళ్ళ వయసు లోపు ఉంటారని ఆనవాళ్ళు కన్పించకుండా మాస్కులు ధరించి భక్తుల రూపంలో వచ్చి దోపిడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఆలయంలోని సిసి ఫుటేజీలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కొండగట్టు అటవీ ప్రాంతంతో పాటు ఆలయ పరిసరాలు అన్నింటిని డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. 10 స్పెషల్ టీంలను రంగంలోకి దించి దుండగులను పట్టుకునేందుకు గాలింపు ప్రారంభించినట్లు డీఎస్‌పి ప్రకాష్ తెలిపారు.

ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు అనుమతి..: కాగా ఆలయంలో జరిగిన దొంగతనం దృష్ట్యా పోలీసులు రంగంలో దిగి విచారణ ప్రారంభించడం దృష్ట్యా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయంలకి భక్తులనుఅనుమతించలేదు. ఆలయ సంప్రదాయ ప్రకారం సంప్రోక్షణ అనంతరం శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఆలయ ప్రవేశానికి అనుమతి కల్పించారు.

**అంతర్ రాష్ట్ర దొంగల పనేనా...?**

నిత్యం వేలాది మంది భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఇంతటి దారుణం ఒడిగట్టడానికి అంతర్రాష్ట్ర దొంగల ముఠావనేనా...??అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని పలు చోట్ల ఆలయాల్లో దొంగతనాలు జరిగిన దరిమిలా ఒకే దోపిడి ముఠా ఈ దారుణాలకు ఒడిగట్టిందా....???? అనే అంశంపై పోలీసులు కూడా సిసి ఫుటేజీలా ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు మల్యాల సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

**సంఘటన దురదృష్టకరం...... చొప్పదండి ఎమ్మెల్యే**

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల మాసుకులతో దుండగులు దొంగతనానికి పాల్పడడం దురదృష్టకరమని, విషయం తెలుసుకున్న తాను చలించిపోయానని, దుండగులను ఎట్టి పరిస్థితుల్లో పట్టుకునేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. సంఘటన సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కొండగట్టు ఆలయానికి వచ్చి ఆలయ అధికారులు పోలీసులతో ఆయన చర్చించారు.





# ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్లకు సిఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని, ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరి చూసుకొని నిర్ణయం తీసుకోవాలని సిఎస్ అన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందున సిఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 51.86లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా పరిధిలో జీవో 76 కింద 1372 లబ్దిదారులను ఎంపిక చేసామని, పెండింగ్‌లో ఉన్న 13లక్షల రుసుము వసూలు చేసి చలాన్ జనరేట్ చేస్తామని, వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి పట్టాల పంపిణీకి సన్నద్ధం అవుతామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ ఫామ్ సాగు రైతు డైరీని ఆవిష్కరించారు. ఈ వీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మున్సిపల్ కమీషనర్ రామగుండం సుమన్ రావు, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, సంబంధిత అధికారులున్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి...

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో ఆలయ ఆవరణలో సందడి నెలకొంది.

# ప్రభుత్వ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**
**- ప్రొఫార్మా I క్రింద వివరాలు సేకరించిన భూములు**
**- క్రమబద్ధీకరణ సాధ్యాసాధ్యాల పరిశీలన**
**- 51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షల నిర్వహణ**
**- ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- జిఓ 58,59,76 క్రింద పట్టాల పంపిణీ ప్రారంభించి**
**- మార్చి చివరి వరకు పూర్తి చేయాలి**
**- డిఎల్‌సి వద్ద పెండింగ్ ఉన్న పోడు ధరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**
**- పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలు ముద్రించి పంపిణీకి సన్నద్ధం కావాలి**
**- ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనలకు కృషి**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడివోసి నుండి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బిఎల్ లత, మంద మకరంద్, వివిధ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్లకు సిఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన ధరఖాస్తులు మరోసారి పరిశీలించాలని, ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు ధరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని సిఎస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సిఎస్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 25 పనిదినాలలో 51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో జిహెచ్ఎంసి మినహాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తిచేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మరో 21 వేల 787 లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉందని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ ప్రక్రియ మరో వారం, పదిరోజుల్లో పూర్తి చేయాలని సిఎస్ అన్నారు. ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 76 క్రింద అధికారులు పెండింగ్ ధరఖాస్తుల స్క్రూటినీ 3 రోజుల్లో పూర్తి చేయాలని, త్వరితగతిన రుసుము వసూలు చేసి మార్చి 20 నాటికి పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సిఎస్ అన్నారు. పోడు భూముల పంపిణీ సంబంధించి జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకొని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ చేయాలని సిఎస్ సూచించారు. ఆయిల్ సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాల వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు.



# నిశ్చయ్ దివాస్, టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



నిశ్చయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టిబి(క్షయవాధి)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తులసీదాస్ టీబీ వ్యాధి వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. టీబీ వ్యాధి అంటు వ్యాధి అని, ఇది బాక్టీరియా వలన వస్తుందని, టీబీ వ్యాధి గ్రస్తుడు దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుందని విద్యార్థులకు తెలియపరిచారు. ఎవరికైనా రాత్రి పూట జ్వరం రావడం, చెమట పడటం, చెమట ద్వారా రక్తం పడటం, బరువు తగ్గడం, రెండు వారాలకు మించి దగ్గు రావడం వంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీబీ పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలన్నారు. ఒకవేళ ఎవరికైనా వ్యాధి నిర్ధరణ అయినట్లయితే వ్యాధి గ్రస్తులకి 6 నెలల వరకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుందని, అలాగే వ్యాధి గ్రస్తులకు బలమైన ఆహారం తీసుకొనుటకు గాను ప్రభుత్వం నెలకు రూ.500 వారి అకౌంట్‌లో వేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి తులసీదాస్, టిబీ సూపర్‌వైజర్ దేవేందర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, పిహెచ్ఎన్ శ్యామల, ఎఎన్ఎమ్ సునిత, ఆశాలు రేణుక, స్వప్న, సులోచన, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువనేత శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ యువ నేత దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ ఆధ్వర్యంలో యువ నాయకులు శ్రీనుబాబు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ ముత్తారం మండల అధ్యక్షులు ఎడవేన సంపత్, ముత్తారం మండల ఉవజన కాంగ్రెస్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, ముత్తారం మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లున్నారు.

## శ్రీసంతోషిమాత దేవాలయంలో ధ్వజస్తంభన ప్రతిష్టాపన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధి అల్లూరులోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో ఆలయ ధర్మకర్త గండి వసంత లక్ష్మి సదానందంల ఆధ్వర్యంలో ధ్వజస్తంభన ప్రతిష్టాపన అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం ఆలయంలో 108 కలశాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ మహారాజ్ ప్రశాంత్ శుక్ల, రఘు, విజయ్ శర్మలు శుద్ధి పూజ పంచవల్లనాలతో అమ్మవారికి శాంతి పూ, చండి హోమం, కుంకుమార్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాజన్న ఆలయ పిఆర్‌వో కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ పిఆర్‌వో సిరిగిరి శ్రీరాములు కుమారుడి వివాహ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అల్పాహారం ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ యువ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ అనాథ ఆశ్రమంలోని పిల్లలకు శుక్రవారం ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ అల్పాహారం ఏర్పాటు చేయించారు. కాంగ్రెస్ యువ నేత శ్రీను బాబు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## 25కిలోల బియ్యం అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన సుగూరి శేషమ్మ నాగయ్య దంపతుల కూతురు స్వప్న అనే పేద వికలాంగ యువతీ వివాహ ఖర్చులకు సమతా ఫౌండేషన్ ద్వారా సహాయం అందించాలని కోరగా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ తన సభ్యులతో కలిసి యువతి పెళ్లి భోజనాలకై 25కిలోల బియ్యాన్ని సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు మీసాల ఐలయ్య, ఆరెల్లి మల్లేష్, మహేష్, వధువు తల్లిదండ్రులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు


### -పోలీస్ వాహనంలో తరలించిన ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ ఏల్లమ్మ ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు కావడంతో పోలీస్ వాహనంలో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లోకుర్తి తిరుపతి బైక్ పై వస్తుండగా, ప్రమాదవశాత్తు అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న తిరుపతిని అటుగా వేళ్లుతున్న ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తన పోలీస్ వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి,వైద్య సేవలందించారు.ఏఎస్సై స్పందించిన తీరును పలువురు అభినందించారు.


# నేరాలు-దారుణాలు



## మామిడిపల్లిలో పెంజర పాముల కలకలం..!

### -భయాందోళనలో స్థానికులు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మామిడి పల్లిలో రెండు భారీ పెంజర పాములు కలకలం రేపాయి. గ్రామంలోని చిన్నన్న -పెద్దన్న చెరువు వద్ద ఉన్న చెట్టు పై రెండు పెంజర పాములు తరచపడ్డాయి. వాటిని చూసిన స్థానికులు భయాందోళనలకు గురి అవుతున్నారు. నిత్యం ఇటు వైపు రైతులు వ్యవసాయ క్షేత్రాలకు, గొర్రెల కాపరులు, ఉపాధి కూలీలు వెళ్లుతుంటారు. ఒకసారిగా రెండు భారీ పెంజర పాములను చూసిన వారు స్థానికులకు సమాచారం అందించ డంతో వాటిని చూసేందుకు అధిక సంఖ్యలు స్థానికులు తరలివచ్చారు. కాగా అటువైపు వెళ్లె వారు అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి, అటవీ ప్రాంతంలో విడిచి పెట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ముత్తారం మండలంలోని చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని చివరి ఆయకట్టు వరకు నీరందించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ విజ్ఞప్తి చేశారు. కమాన్‌పూర్ మండలంలోని గుండారం 2టిఎంసి పంప్ హౌస్‌ను ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సందర్శించారు. రానున్న వేసవి కాలంలో ముత్తారం మండలంలోని రైతుల పంట పొలాలకు అందేలా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఆయన డిఈకి ఫోన్‌లో సంభాషించి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పెద్దపల్లి కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ వైనాల రాజు, కమాన్‌పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి రాజయ్య, ముత్తారం మండలంలోని రైతులున్నారు.

## పెళ్లి ఇంట్లో పెనువిషాదం

### పెళ్లికుమారుని తండ్రి మృతి.. ఆగిన పెళ్లి

కోరుట్ల, ప్రభాతవార్త



పెళ్లి వేడుకలకు అంత సిద్ధమై.. రెండు మూడు గంటల్లో తన కుమారుడు పెళ్లి చేసుకొని ఇంటి వాడు కాబోతున్న ఓ తండ్రి సంతోషం కాస్తా పెను విషాదంగా మిగిలిపోయంది. పెళ్లి వేడుకల కోసం పిల్లా, పాపలు, కుటుంబ సభ్యులు, బంధు వులంతా సంతోషంగా గడుపు తున్న సమయంలో పెళ్లి కుమారుడి తండ్రి గుండెపోటుతో చనిపోవడంతో పెళ్లికుమారుడు, కుమార్తెల ఇండు శోకసంద్రంలో మిగిలిపోయింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన కూసరి గంగారాం-రాజేశ ్వరిల కుమారుడు పెళ్లి మల్లాపూర్ మండలంలోని కొత్త దామ్‌రాజ్‌పల్లి చెందిన యువతితో వివాహం నిశ్చయమై శుక్రవారం ఉదయం పెళ్లి ఉంది. శుక్రవారం పెళ్లి వెళ్లేందుకు సిద్ధం అవుతున్న సమయంలో పెళ్లి కుమారుడి తండ్రి గంగారాం (56) గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో పచ్చని పందిరి నడుమ జరుగాల్సిన పెళ్లి కాస్తా ఆగిపోయింది.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, కోరుట్ల ఇంచార్జీ డాక్టర్ జెఎన్.వెంకట్‌లు అన్నారు. కోరుట్ల మున్సిపల్ పరిధిలో బూత్ నంబర్స్ 168, 169, 170శక్తి కేంద్రం ఇంచార్జీ కలాల సాయిచంద్ అధ్యక్షతన బూత్ అధ్యక్షతన కంటం ఉదయ్‌కుమార్, పాతర్ల నర్సయ్య శక్తి కేంద్రంలో " ప్రజాగోస- బీజేపీ భరోసా" స్ట్రీట్ కార్నర్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, కోరుట్ల



ఇంచార్జీ డాక్టర్ జెఎన్.వెంకట్‌లు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, బీడీ కార్మికులకు, ప్రమాద బీమా, కరోనా వ్యాక్సినేషన్ డ్రైవ్, రేషన్ బియ్యం వంటి వాటిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, ప్రధాన కార్య దర్శి మురళి, శ్రీనివాస్, నాయ కులు నవీన్ గంగాధర్, నర్సయ్య, సత్యనారాయణ, లవన్, రమణ, అమ్ము, అరుణ్, అరవింద్, తరుణ్, దినేష్, ప్రణయ్, రాహుల్, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారుతున్న చెట్లు

**-సకాలంలో తొలగించకపోతే పొంచి ఉన్న ప్రమాదాలు**

ప్రభాతవార్త, గంగాధర.



కరీంనగర్- జగిత్యాల ప్రధానార హదారిపై రహదారికి ఆనుకొని ఉన్న, చెట్లు అత్యంత ప్రమాద కరింగా మారుతున్నాయి. ఇస్తాం పూర్, వెంకటాయ పల్లి గ్రామాల సమీపంలో ఉన్న మర్రిచెట్లు ఇప్పటికి పలు ప్రమాదాలకు తావు నిచ్చింది. మండల పరిధిలో ప్రధానా రహదారికి ఇరువైపుల ఎండిపోయిన,కాలం నిండిన చెట్లు అధికంగా ఉండడం గతంలో పలు ప్రమాదాలకు తావు నిచ్చాయి. చెట్లు,కాలం నిండిన చెట్లు తొలగిస్తే ప్రయాణికులకు ఊరట కలిగే అవకాశం ఉంటుందని కొరుతు న్నారు. వెంకటాయపల్లి,ఇస్తాంపూర్ గ్రామాల సర్పంచ్‌లు, మేఘరాజు, అనిత ఆదిమల్లు ప్రధాన రహదారిపై అత్యంత ప్రమాదకరంగా చెట్లు ఉన్నాయి. ప్రమాదాలు జరుగుతున్న సంబదిత అధికారులు పట్టించు కోవడంలేదు, మర్రి చెట్టు తొలగించి ప్రమాదాలు జరుగుకుండా చూడాలి

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షునిగా సాదిక్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన షేక్ సాదిక్ నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ సాదిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ, కాంగ్రెస్ మైనార్టీ మండలాధ్యక్షులుగా నియామకం అయ్యేందుకు సహకరించిన ఎమెల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా వసీం, కొంతం రాజం, తిరుమల గంగాధర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు నయీం, రిజ్వాన్‌పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీరందించి రైతుల పంటలు కాపాడాలి

**. కాంగ్రేస్ పార్టి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం**

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలం నారాయణపూర్ చెరువును ఎల్లంపెల్లి పంప్ హౌజ్ ద్వారా సాగు నీరు అందించి రైతుల పం పొలాలు కాపాడాలని కాంగ్రేస్ పార్టి చొప్పదండి నియోజకపార్టి ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కొండాయపల్లి గ్రామం వద్ద శుక్రవారం ఎండుతున్న పంటపొలాలను పరిశీలించి మాట్లాడారు. గత రెండు నెలలుగా సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేదని అన్నారు.మరమత్తుల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు.వేలాది రూపాయలు అప్పులు చేసి యాసంగి సాగుచేస్తే పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్తితి ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు.రెండు రోజుల్లో నీరు ఇవ్వకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని అన్నారు. ఈకార్య క్రమంలో కాంగ్రేస్‌పార్టి మండలాధ్యక్షులు పురుమల్ల మనోహర్,నాయకులు గంగయ్య,కరుణాకర్,శ్రీనావాస్‌రెడ్డి,ప్రభాకర్,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## తల్వార్లలతో డ్యాన్స్‌లు

**-వివాహావేడుకల్లో యువకులు హాల్‌చల్**

**-భయాందోళనలకు గురైనా వధువరులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలంలో ఓ వివాహ వేడుకల్లో యువకులు తల్వార్లతో హాల్ చల్ చేశారు. రాత్రి వేళ నిర్వహించిన వివాహ వేడుకలో తల్వార్‌లు పట్టుకొని యువకులు డ్యాన్స్‌లు చేయడంతో చూపరులతో పాటు వధువరులు సైతం భయాందోళనలకు గురయ్యారు. మండలంలోని మూలవాగు పరివాహక గ్రామంలో రాత్రి జరిగిన వివాహ వేడుకల్లో ఈ సంఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో యువకులు తల్వార్‌తో డ్యాన్స్‌లు చేయడంతో,వారికి తల్వారులు ఎక్కడివి, ఎందుకు వాటితో డ్యాన్స్‌లు చేశారనే అనుమానం స్థానికుల్లో తలెత్తింది. బహిరంగంగా తల్వార్లతో డ్యాన్స్‌లు, వాటిని తిప్పడం లాంటివి నిషేదం ఉన్నప్పటికి, యువకులు వాటితో డ్యాన్స్‌లు చేయడం పై స్థానికంగా చర్చసాగుతోంది. వాటిని పోలీసులు ఎలా నియంత్రిస్తారో చూడాలి మరి.

## రూ.10వేల ఆర్థిక సహాయం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

పేద కుటుంబానికి చెందిన ఆకాంక్ష వివాహం మార్చి 15న జరుగనుండగా, వివాహ ఖర్చు కోసం సహాయం అందించాలని కోరారు. స్పందించిన అనేయ ఫౌండేషన్ వారు 15వేల రూపాయలను సేకరించారు. ఈ మేరకు శుక్రవారం కమాన్‌పూర్ ఎస్‌ఐ షేక్ మస్తాన్ చేతుల మీదుగా అనేయ ఫౌండేషన్ అధ్యక్షులు నవీన్ శుక్రవారం ఆకాంక్షకు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాపెల్లి కొమురయ్య పటేల్, ధరణి మల్లేశ్వర రావు, శ్రీనివాస్ రెడ్డి, బాణాల సాయి, తేజ, రాకేష్, ఆకుల వరుణ్, ఆకుల ప్రణయ్ తదితరులున్నారు.



# కోరుట్ల వార్త

## మల్యాలలో గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం గొర్రెలకు నట్టల నివారణ మందులను మండల పశువైద్యాధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...... గొర్రెలకు వ్యాధులు సంక్రమించకుండా ముందస్తుగా నట్టల నివారణకు తప్పనిసరిగా మందు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్ల పెంపకం దారుల ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గొర్ల పెంపకం దారుల సంఘం సభ్యులు నక్క మల్లయ్య, పరశురాం, ఓదెలు, కొమురయ్య, మహేష్‌తో పాటు వెటర్నరీ సహాయకులు సురేష్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల విధులకు ఆటంకం కలిగించిన**

## ఇద్దరు యువకులపై కేసు నమోదు

**ఎస్సై దాస సుధాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోకి హెడ్‌మాస్టర్ అనుమతి లేకుండా సుందరగిరి గ్రామానికి చెందిన గందె రమేష్, బొల్లి శ్రీనివాస్ అను ఇద్దరు యువకులు పాఠశాలలోనికి అక్రమంగా ప్రవేశించి ఉపాధ్యాయుల విధులకు అటంకం కలిగించడమే కాకుండా వారిని అవమానపరిచే విధంగా వ్యవహరించి న్యూసెన్స్ చేశారని పాఠశాల హెడ్‌మాస్టర్ రవీందర్ రెడ్డి గురువారం రోజున రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాధు మేరకు సుందరగిరి గ్రామానికి చెందిన గందె రమేష్, బొల్లి శ్రీనివాస్‌ల పైన ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించిన విషయమై అదే రోజు రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. ప్రభుత్వ అధికారులతో చట్ట ప్రకారం పని చేయించుకోవాలి, పని చేయకపోతే ఉన్నత అధికారులను సంప్రదించాలి, అంతే కానీ వారి విధులకు ఆటంక పరిస్తే చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు కష్టపడితేనే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారు

వీణవంక, ప్రభాత వార్త:



విద్యార్థులు కష్టపడి చదివి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రం లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో వివిధ అంశాలపై ఎస్ఐ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలలో మనో ధైర్యం కోల్పోకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో గాని, ఇంటి వద్ద గానీ, ఇతర ప్రదేశాల్లో గాని ఇబ్బందులకు గురి చేసినట్లయితే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులు, పోలీసుల దృష్టికి తీసుకువచ్చినట్లైతే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లైతే చట్టాలు కఠిన తరమైనవని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# సీనియర్ జర్నలిస్టు వరద రాజన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

### టి పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల,(ప్రభాతవార్త):

జగిత్యాల జిల్లా మెట్టుపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు నేరెళ్ల వరద రాజన్ (65) బుధవారం రాత్రి గుండెపోటు మృతి చెందగా,ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వరద రాజన్ అంత్యక్రియల్లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులని ఓదార్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా న్యూస్ కంట్రిబ్యూటర్‌గా పనిచేస్తూ,అనేక ప్రజా సమస్యలను వెలికి తీసి పత్రికలలో ప్రచురణకు తోడ్పాటును అందించి ఆ సమస్యల పరిష్కారంకు, సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు.పత్రికా విలేకరిగా 30 ఏళ్లకు పైగా పనిచేసినా వరద రాజన్ ఆర్థికంగా నిలదొక్కలేక పోయారని, ఆయన పనిచేసిన పత్రికా యాజమాన్యం రూ.25 లక్షలు, ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు,డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేసి వరద రాజన్ కుటుంబాన్ని ఆదుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి



వి.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పిసి హన్మంతరెడ్డి, ఎండి యాకూబ్, బొల్లం విజయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, సత్య నారాయణ, బొబ్బాటి కరుణ, దిండిగాల విఠల్, విద్యాసాగర్, రాజ్‌గోపాల్‌చారి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, మెట్‌పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కాలగిరి గంగరెడ్డి, ఉప్పుగళ్ల మురళీధర్, వేణుగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడుకి ఘన సన్మానం

రామగిరి,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త)

మండలంలోని సింగరేణి సంస్థ ఉద్యోగి వీర్ల సంపత్ ప్రభుత్వ రంగ



క్రికెట్ టోర్నమెంట్ జట్టుకి ఎంపికయ్యారు. ఈక్రమంలో ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు శాలువతో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న వీర్ల సంపత్ గతంలో 18సార్లు ప్రభుత్వ రంగ క్రికెట్ టోర్నమెంట్ జట్టుకి ఎంపికై తన ప్రతిభను కనబర్చారని అన్నారు. అదే విధంగా ఈమార్చి 13నుంచి 18వరకు జరిగే క్రికెట్ టోర్నమెంట్‌కి కూడా ఎంపికైయ్యారన్నారు. ఈక్రమంలో టోర్నమెంట్‌లో భాగంగా 27నుంచి మార్చి 4వరకు రాంచీలో జరుగనున్న ట్రేనింగ్‌కి వెళ్తున్నారు. ఈసందర్భంగా క్రీడాకారుడు వీర్ల సంపత్‌ని ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు శాలువతో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ప్రతిభావంతులైనా క్రీడాకారులను సంస్థ ఎప్పుడు పోత్స హిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకటరమణ, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, మారుతి, తదితర అధికారులున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో లాజిస్టిక్ పాయింట్ ప్రారంభం

మంథని - (ప్రభాతవార్త)



మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో లాజిస్టిక్ సేవలను అందించే పాయింట్‌ను శుక్రవారం డిఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ సేవలను మంథని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్గో సేవలు వేగంగా భద్రంగా గమ్యస్థానానికి చేరుస్తాయని ఈ సేవలు ఉదయం 8గంటల నుండి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఎస్టీఐ ఎంజల్, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ టి.రాజు, లాజిస్టిక్ ఏజెంట్ ఇందారపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలంలోని ఓడేడు, ఖమ్మంపల్లి గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మంపల్లి గ్రామంలో యూత్ సభ్యులు దొమ్మేటి రాజేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని శర్వాని విద్యానికేతన్ విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి పంచారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దాసరి పవన్ కళ్యాణ్, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎండి.తాజ్, కోట అజయ్, ఐటిక్యాల రమేష్, చింతం కొమురయ్య తదితరులున్నారు.

## అభ్యసన కరదీపికలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

బుగ్గారం,(ప్రభాతవార్త):




పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సులువైన రీతిలో ముఖ్యమైన అంశాలపై పట్టు సాధించడానికి,ఎస్సీ ఈఆర్టీ వారు రూపొందించిన అభ్యసన కరదీపికలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, వాటిని ప్రతి విద్యార్థి నేర్చుకోవడం ద్వారా సులువుగా ఉత్తీర్ణత సాధించవచ్చని గోపులాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరం హరి కిరణ్ విద్యార్థులకు సూచించారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయ అధ్యాపకులచే గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘీక శాస్త్రం విషయాలపై పట్టు సాధించడానికి రూపొందించి సరఫరా చేసిన మెటీరియల్స్ విద్యార్థులకు అందజేశారు.నిర్వచనాలు,ముఖ్యమైన ఫార్ములాలు, విషాత్మక ప్రశ్నలు,ఆబ్జెక్టివ్ ప్రశ్నలు,నమూనాలు,వంటి పొందు పరచబడి ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్‌కుమార్,రవిప్రసాద్,శంకర్ తిరుపతి తదితరులు ఉన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి ఇంచార్జీగా సత్తయ్య

### ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా సత్తయ్య నియామకం

గొల్లపల్లి,(ప్రభాతవార్త):



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన పూదరి సత్తయ్య యాదవ్‌ను యాదవ హక్కుల పోరాట సమితి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బల్గం మల్లేష్ యాదవ్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బల్గం మల్లేష్ యాదవ్ ఎలక రాజు యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుక భగవాన్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్తి మధుకర్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.పూదరి సత్తయ్య యాదవ్ నియామకం పట్ల గొల్లపల్లి మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి యాదవ్,జిల్లా ఉపాధ్యాక్షులు ఎదుల గంగాధర్ యాదవ్,జిల్లా యూత్ ఉపాధ్యాక్షులు,అల్లంల శేఖర్ యాదవ్,మండల ఉపాధ్యాక్షులు జెల్లా తిరుపతియాదవ్,సింగారపు లచ్చన్న యాదవ్, చిల్వాకోడూర్ యాదవ సంఘం అధ్యక్షులు నక్క కొమురన్న యాదవ్, వెనుగు మట్ల యాదవ సంఘం అధ్యక్షులు పూదరి రాజన్న యాదవ్,సింగారపు రాజన్నయాదవ్,కడ గంగారాజు యాదవ్,జక్కుల బాపన్న యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## వరద రాజన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -కాంగ్రెస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు భవితరాణి

మెట్‌పల్లి అర్బన్ - (ప్రభాతవార్త):



మూడు దశాబ్దాలుగా విలేకరిగా పనిచేస్తూ ఇటీవల ఆకాల మరణం పొందిన వరదరాజ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కాంగ్రెస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు అందె భవితరాణి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విలేకరులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తామని ప్రభుత్వం గొప్పగా ప్రకటన చేయడమే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదని విమర్శించారు. రూ.2.50లక్షలు కడితేనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని కొందరు నిక్కచ్చిగా చెప్పడంతో వరదరాజన్ డబ్బులు చెల్లించే ఆర్థిక స్థోమత లేక మనోవేదనకు గురైనట్లు తెలిపారు. తక్షణమే ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా వరదరాజన్ కుటుంబానికి ఉచితంగా డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేసి రూ.25లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అందె మారుతి బాపూజీ, చైతన్య రాజు, పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ పనులను అడ్డుకున్న కొండపాక గ్రామస్తులు

వీణవంక, (ప్రభాత వార్త):



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి, కొండపాక గ్రామాల సరిహద్దున గల మానేరు లో పోతిరెడ్డిపల్లి రీచ్‌తో సదరు క్వారీ యాజమానులు శుక్రవారం వాగు నుండి తిప్పర్ల ద్వారా డంప్ చేస్తుండడంతో సమాచారం అందుకున్న కొండపాక గ్రామస్తులు అయిన దాట్ల వీరా స్వామి, కాసర్ల సుధాకర్, పెద్దపల్లి రాజయ్య, నిరంజన్ రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 20 మంది మా సరిహద్దు నుండి ఇసుక తీయనియమని టిప్పర్లను అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని వారింప చేసి రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయాలని సూచించడంతో వెను తిరిగి వెళ్ళి దీనిపై తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి వైద్యాధికారి కృపాబాయి కోరారు. శుక్రవారం 15వ డివిజన్‌లోని సిఇఆర్ క్లబ్‌లో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని అన్నారు. కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, లలిత, ఉషారాణి, మెడికల్ సిబ్బంది తదితరులున్నారు.



మెటుపల్లి వార్త

## నట్టల నివారణ మందుల పంపిణీ వినియోగించుకోవాలి

**-పశుసంవర్ధకశాఖ**

రామగిరి,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త)



మండలంలోని ఆయా గ్రామాల్లోని పశు పెంపకం యజమాను దారులు వాటి ఆరోగ్యాల రీత్యా నట్టల నివారణ మందుల పంపిణీని వినియోగించుకోవాలని మండల పశుసంవర్ధకశాఖ, పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపేట్ గ్రామ సర్పంచ్ బుర్ర పద్మ పర్యవేక్షణలో గ్రామంలోని గొర్రెలకు, మేకలకు, వాటి ఆరోగ్యాల రక్షణలో భాగంగా నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్, సర్పంచ్ పద్మతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పశువులను నట్టల నుంచి కాపాడటంలో భాగంగా పశుసంవర్ధకశాఖ సూచనలతో నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను ఆయా గ్రామాల్లోని పశు పెంపకం యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రామగిరి పశు వైద్య ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ నారాయణ, మల్లికార్జున్, పలువురు పశుయజమానులు సాయిలు, గంగయ్య, రమేష్, రాజ్‌కుమార్, తదితరులున్నారు.

## ఖదీర్‌ఖాన్‌ను లాకప్ డెత్ చేసిన పోలీసులను కఠినంగా శిక్షించాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నిషాని రామచంద్రం**

మానకొండూర్, (ప్రభాతవార్త :



మెదక్ జిల్లాలో ఒక పేద మైనారిటీకి చెందిన ఖదీర్‌ఖాన్‌ను గొలుసు దొంగతనం పేరుతో అరెస్టు చేసి తీవ్రంగా చితకబాది లాకప్ డెత్ చేసిన పోలీసులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఘడిమహాల్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఈసందర్భంగా నిషాని రామచంద్రం మాట్లాడుతూ ఖదీర్‌ఖాన్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఖదీర్‌ఖాన్ మృతికి కారణమైన పోలీసులను సస్పెండ్ చేయడం వల్ల న్యాయం జరిగినట్టు కాదని వెంటనే 302సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా కోశాధికారి కాంపెల్లి రాజు, ఎండి ఆదిల్, సమీర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన కబడ్డీ అసోసియేషన్

చందుర్తి, (ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అఖిల్ మహాజన్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సింగారపు తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముస్కు మల్లారెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు బొద్దు నారాయణ, కార్యదర్శి మదన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# 14వ వార్డులో ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ కార్యక్రమం

మెట్‌పల్లి టౌన్ - (ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్నటువంటి 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశం సందర్భంగా పట్టణంలోని 14వ వార్డులో శక్తి కేంద్రం ఇంచార్జి దొనికెల నవీన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకుడు శీలం వేణు మాట్లాడుతూ ప్రధాని మోడీ, దేశ ప్రజల కోసం 18గం.ల శ్రమిస్తున్నారాని భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయితీలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలలో ఎల్ఈడి లైట్లు, సిసిరోడ్డులు, రైతు నివేదికలు, వైకుంఠదామాలు పలు అభివృద్ధి పనులు కేంద్రం ప్రభుత్వం వల్ల జరుగుతున్నాయని కరోనా సమయంలో రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి 5 కిలోల చొప్పున రేషన్



బియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500కోట్లతో 4000మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారాన్నారు. ప్రజా వైద్యం కోసం బిబినగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారని గత తొమ్మిది సం.లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ, అవినీతి కుటుంబ పాలన సాగుతుందని సిఎం కెసిఆర్ నిరుద్యోగ భృతి హామీ చేసి యువతకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తు న్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సొంబారి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సుఖేందర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్, ఇల్లెందుల శ్రీనివాస్, జెఎన్.సునీత వెంకట్, మద్దెల లావణ్య, వెంకటేష్, మద్దెల లావణ్య, నారాయణ, తుకారాం సౌజన్య, బందారు రమేష్, నర్సయ్య, కొల్లెపు శ్రీనివాస్, వెంకటేష్, శేషు, అశోక్, అనిల్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**-రాజన్ సంతాప సభలో వక్తలు**

**-టియుడబ్ల్యూజె(ఐజెయూ) ఆధ్వర్యంలో సంతాప సభ**

మెట్‌పల్లి - (ప్రభాతవార్త :



అకస్మికంగా మృతి చెందిన సీనియర్ విలేకరి వరదరాజన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టియుడబ్ల్యూజె(ఐజెయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో రాజన్ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజన్ తన ముప్పై సం.లు విలేకరి వృత్తిలో నిస్వార్థంగా విధులు నిర్వర్తించారాని ఆయన కుటుంబానికి ప్రతి విలేకరి మిత్రుడూగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి కిషన్, గోరుమంతుల నరేందర్, సురేష్, భూరం సంజీవ్, మహ్మద్ ఆజీమ్, జంగం విజయ్, అలాల రాజేష్, అమ్ముల ప్రవీణ్, సీనియర్ రిపోర్టర్‌లు ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంలాద్రి, భాస్కర్, హుస్సేన్, నాగరాజు, అదిల్‌పాషా, హైమద్ పాషా, సాజిద్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల ఐక్యతే లక్ష్యం

**-అఖిల భారత యాదవ మహాసభ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి**

**గణవేని మల్లేష్‌యాదవ్**

మల్లాపూర్ - (ప్రభాతవార్త :

జిల్లా యాదవులలో చైతన్యం తీసుకువచ్చి యాదవులలో ఐక్యత తీసుకురావడమే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ పనిచేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి గణవేని మల్లేష్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంపల్లి యాదవ సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులంతా ఏకమై రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించి రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సంఖ్య బలం ఉన్నా యాదవులు వెనుకబడి ఉన్నారాని జనాభా ప్రతి పాదికనా నామినేటెడ్ పదవులలో యాదవులకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ మండల సంఘం నాయకులు మదన్ యాదవ్, జక్కుల రంజిత్‌యాదవ్, వేల్పుల గంగాధర్‌యాదవ్, రవి యాదవ్, బజారు శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన డిఎల్పిఒ

మెట్‌పల్లి రూరల్ - (ప్రభాతవార్త :



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి, డంపింగ్ యార్డ్, వైకుంఠదామంలను శుక్రవారం డిఎల్పిఒ ప్రసాద్ పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా నీటి తడి ఆరిపోకుండా నర్సరీ, పల్లె ప్రకృతి మొక్కలను సంరక్షించాలని పంచాయితీ కార్యదర్శి హేమలతకు సూచించారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళకు ఇంకుడు గుంతలు నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజగంగు, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మాతశిశు ఆరోగ్యకేంద్రాన్ని వినియోగించుకోవాలి

**-జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్‌రెడ్డి**

మెట్‌పల్లి - (ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవానికి అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్దంగా ఉన్నారాని మెట్‌పల్లి మాతశిశు ఆరోగ్యకేంద్రాన్ని వినియోగించుకోవాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎఎన్ఎంలతో, ఆశ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కల్గిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. కెసిఆర్ కిట్ అందజేశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పిహెచ్‌సిల ఆశవర్కర్, ఎఎన్ఎం, సూపర్‌వైజర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. 102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కోవర్టు చిట్టీల దందాలు, బిఆర్ఎస్‌పై విమర్శలా ?

**- కాంగ్రెస్ పార్టీ గాలి తీసిన కార్పొరేటర్ భాస్కర్**




గోదావరిఖని, ప్రభాతవార్త. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా కొనసాగుతూ పార్టీకి కోవర్టుగా ఉంటూ పార్టీని సొంత పనులకు వినియోగించుకుంటూ అక్రమ చిట్టీల దందాలు నిర్వహించే వారు టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నాయ కులను విమర్శిస్తారా అని రామగుండం మున్సిపల్ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారని, అందులో వారి అభియోగాలు ఛాలెంజ్‌గా తీసు కొని తమ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కార్యక్ర మాలు చూపిస్తామని తేల్చి చెప్పారు. చవకబారు ఆరోపణలు మానుకోవాలని ఆయన సూచించారు. రామగుండం మున్సిపల్ ఏరియాలో గడిచిన పది సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హయాంలో జరిగిందని ఆయన పేర్కొన్నారు. మహాంకాళి స్వామి స్వార్థ పూరితంగా అనేక రాజకీయ అవసరాలకు పార్టీని ఉపయో గించు కుంటున్నారని ఆయన తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్- బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, సాయి, దొమ్మేటి వాసు, బెంద్రం రాజిరెడ్డి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజు, వెంకన్న తదితరులున్నారు.




## శ్రీపాద భవన్‌లో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

రామగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో శ్రీనుబాబు జన్మదిన వేడుకల్ని యూత్ కాంగ్రేస్ ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీపాదట్రస్టు చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదినంను పురస్కరించుకొని రామగిరి యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి పలువురికి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు సేవలను మననం చేసుకుంటూ శ్రీపాదట్రస్టు చైర్మెన్‌గా కొనసాగుతూ దుద్దిళ్ళ శ్రీనుబాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ నాయకులు, ఓబిసీ, ఎస్సీ, ఐఎన్‌టీయూసీ ఓసిపి2 ఫిట్ సెక్రటరీ, తదితర నాయకులున్నారు.

## వివాహా వేడుకల్లో బోయినపల్లి వినోద్‌కుమార్, చల్మెడ రాజేశ్వర్‌రావు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఊటూరు ప్రాథమిక సహకారసంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి కూతురు శ్రీనిధిఅభిలాష్ వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ డెయిరి చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, రోడ్డ పృథ్వీరాజ్, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, అశోక్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి శంకర్, ఎర్ర మల్లయ్య, జనతా ఓదయ్య, శాతరాజు యాదగిరి పాల్గొన్నారు.

## మానకొండూర్ యాదవసంఘం అధ్యక్షునిగా భాషబోయిన సంపత్‌యాదవ్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘం యాదవసంఘం అధ్య క్షునిగా భాషబోయిన సంపత్ యాదవ్ ఎన్నికైనట్లు తెలిపారు. మాన కొండూర్ కేంద్రంలో ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా ఊరడి మునిందర్‌యాదవ్, సంఘం సభ్యులుగా సంఘ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. భాషబోయిన ప్రదీప్‌యాదవ్, కొమ్ము రవియాదవ్, శ్రీకాంత్‌యాదవ్, రమేష్‌యాదవ్, చౌదరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్థి ప్రీతిది సూసైడ్ కాదు హత్యే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మెడికో విద్యార్థి ప్రీతిది సూసైడ్ కాదు హత్యే అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదిర్శి రంజిత్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు యాంటీ రాగింగ్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రీతి విషయంలో చాలా అనుమానులు కలుగుచేస్తున్న అంశాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.సైఫ్ నిందుతుడిని డాక్టర్ పట్టా రద్దు చేసి చట్ట ప్రకారం హత్య యత్నం కేసు నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము,అరవింద్, జావేద్, అరుణ్, సంజీవ్, వేణు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళ్ళుర్పించిన పుట్ట మధు

రామగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇద్దురు వేర్వేరు కారణాలతో మరణించారు. కాగా వారి ఇంటికి వేళ్ళి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన పుట్ట మధుకర్ నివాళ్ళుర్పించారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలో పర్యటించిన జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధు నాగేపల్లి గ్రామంకు చెందిన రామిని రమేష్, రత్నాపూర్(రాంనగర్) బండారి సరిత, ఇటీవలే వివిధ అనారోగ్యాల కారణాలతో మరణించారు. కాగా ఆయన మృతుల కటుంబాల సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుట్ట మధు నివాళ్ళుర్పించారు. ఆయన వేంట మాజీ ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, తదితరులున్నారు.

## ఎస్‌బిఐలో ఉచిత వైద్య శిభిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




పట్టణంలోని గాంధి చౌక్‌లో ని ఎస్‌బిఐ బ్యాంక్‌లో వినియోగదారులకు మెడికేర్ హస్పిటల్ వారి అద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం శుక్రవారం నిర్వహించారు.బ్యాంక్‌లోని కస్టమర్లలకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి మందులను అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వీరఅంజనేయిలు మాట్లాడుతూ ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం ఎంతో సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేందరప్రసాద్, పర్శరాములు,కిష్ణ యాదవ్,అమీర్‌ఖాన్, అంజనేయిలు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్థికసాయంగా యూనిట్లు మంజూరు

ఓదెల, ప్రభాత వార్త:

ఆర్థిక సంవత్సరం 2022 - 2023 వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద వికలాంగులు ఓదెల మండలంనకు 50వేల రూపాయల యూనిట్‌లను, రెండు లక్షల రూపాయల యూనిట్లు మంజూరు అయ్యాయని ఎంపిడివో తెలిపారు. కావున సదరం సర్టిఫికేట్ కలిగి అర్హత కలిగిన వికలాంగులు ఓబిఎమ్ఎమ్ఎస్ సైట్‌లో మీ సేవా కేంద్రం నందు దరఖాస్తూ చేసుకుని, ఆ ధరఖాస్తు ఫాంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమర్పించాలని, దరఖాస్తు కు చివరి తేది 28వ తారీకు వరకు కలదని ఎంపిడివో తెలిపారు.

## గ్రామాలకు సీసీ రోడ్లతో మహార్దశ

**ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి శుక్రవారం రోజున భూమిపూజ చేసి కొబ్బరి కాయ కొట్టి పనుల్ని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలకు సీసీ రోడ్లతో మహార్ధశ రాబోతుందని, ఇప్పటికే గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు పూర్తి కాబడి, సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు కూడా శరవేగంగా సాగుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మాధవి-తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంటరమణారెడ్డి, ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు పింగిలి రాజిరెడ్డి, తుంగ రజిత, పైస లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజయ్య, సదానందం, రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు ఇచ్చిన రుణాలతో ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలి

**- డిఆర్‌డిఓ పిడి కుందారపు లక్ష్మినారాయణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళ సంఘాలకు ఇస్తున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా ఎదిగినప్పుడే సెర్ప్ లక్ష్యాలను చేరుకున్నవారౌతారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందారపు లక్ష్మినారాయణ అన్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో పియంఎఫ్‌యంఇ ద్వారా కోల్డ్ ప్రెష్ ఆయిల్ మిల్లుని సంఘ సభ్యురాలు గర్వాంద భాగ్య ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ఆయన సందర్శించారు.జిల్లాలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌లు మహిళ సంఘాల సభ్యురాళ్లకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వడం జరుగుతుందని,జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు 66 యూనిట్ల ప్రపోజల్ రావడం జరిగిందని,అందులో 24 యూనిట్లకు ఆయా బ్యాంకుల ద్వారా లోన్ మంజూరు అయ్యాయని,12 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు.ఇట్టి ఋణాలతో సభ్యులు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని అన్నారు.లక్ష్మీపూర్ గ్రామంలో మహిళ సంఘాల ద్వారా మంచి యూనిట్లు నిర్వహించడం జరుగుతుందని,అలాగే మిగితా గ్రామాల్లో కూడా ఇలాంటి యూనిట్లు పెట్టుకొని అభివృద్ధి చెందాలని అన్నారు.జిల్లా సెర్ప్ ఫామ్ అధికారి వెంకటేషం,సర్పంచ్ చెరుకు జాన్,ఎంపిటిసి నలవాల సునీత,ఉప సర్పంచ్ పన్నాల రఘుపతిరెడ్డి, ఎపియం వి.గంగాధర్,టిజిబి బ్రాంచి ఫీల్డ్ ఆఫీసర్, సిసియం సత్తవ్వ, వి.ఓ అధ్యక్షురాళ్లు విఓఎలు భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఇంకా పలువురు రైతులు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**- దేశ భవిష్యత్తుని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలి**

**- ఎన్‌వైకె డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** యువత అన్ని రంగాల్లో ముందుండి,దేశ భవిష్యత్తుని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఎన్‌వైకె డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక వర్తక సంఘంలో శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ జగిత్యాల జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌వైకె డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు పాల్గొని మాట్లాడారు.ప్రపంచంలోనే మన భారతదేశం అధికంగా యువత కలిగి ఉన్న దేశమని,నేటి యువతకు వస్తున్న సాంకేతిక మార్పుల గురించి అడ్వాన్స్ టెక్నాలజీకి సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషీన్ లెర్నింగ్,డేటా సైన్స్ వంటి నూతన విజ్ఞానం పట్ల విద్యార్థులకు సమగ్ర విజ్ఞానం కలిగి ఉండాలన్నారు.అదే విధంగా దేశంలో అందరూ ఒకరొకొకరు కలిసి ఉండాలన్నారు.యువత తలుచుకుంటే తమ ఆలోచన సక్రమమైన మార్గంలో ఉపయోగిస్తే దేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్తారన్నారు.పర్యావరణం పరిరక్షణ గురించి క్లుప్తంగా యువతకు దిశానిర్దేశం చేశారు.జి20 అధ్యక్షత,దాని యొక్క విశిష్టత తెలియజేశారు.నేడు మన దేశంలో జరగబోతున్నటువంటి జి20 సమావేశానికి మన భారత ప్రభుత్వం అధ్యక్షత వహిస్తూ నిర్వహించబోతుందన్నారు. అది మనందరికీ గర్వకారణం అని అన్నారు. యువత కూడా విపత్తుల సమయాల్లో దేశానికి ఏ విధంగా సేవ చేయాలో వారు సూచించారు.యువత అన్ని రంగాల్లో ముందుండి ఈ దేశ భవిష్యత్తుని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే విధంగా యువత దేశం కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకె యువజన వాలంటీర్ చింత అనిల్, రాపాక సాయి మనవాడ నందు,పాదం మహేందర్, లవ కుమార్, సాయికిరణ్, రాజు, యువత విద్యార్థులు టీచర్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# భగవతిలో బహుమతి ప్రధానోత్సవం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త :** 2022-23 సంవత్సరానికి గాను జరిగిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు స్థానిక భగవతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి రమణారావు, కరెస్పాండెంట్ బి విజయలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులు తమ బృందగానంతో, తమ తమ నాట్య ప్రదర్శనతో విజేతలకు స్వాగతం పలికారు. పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పలు ఆటలలో పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని పోటీతత్వాన్ని దాటి విజేతలుగా నిలిచారు. విజేతలకు చైర్మన్, కరెస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములు పక్కన పెడితే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ముఖ్యమని, ఓటమే గెలుపుకు దారి తీస్తుందని, విద్యార్థులలో ఓటమిని అంగీకరించే తత్వంతో పాటు గెలవాలన్న తపన కూడా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం

**- ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

**వేములవాడ, ప్రభాతవార్త :** మిడ్ మానేరులో మత్స్యసంపదపై కన్నేసిన మల్టీ నేషనల్ కంపెనీలకు లబ్దిచేకూర్చే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి మత్స్యకారుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం వేములవాడ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరుతున్న క్రమంలో ఆలయ ముందు మీడియాతో మాట్లాడుతూ మిడ్ మానేరు ప్రాజెక్టు మొదలై 18 సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటికీ ఈ ప్రాంతంలో ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి, 18 ఏళ్లు నిండిన వారికి నష్టపరిహారం అందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతీసారి మిడ్‌మానేరు నాయకులను అర్ధరాత్రి దొంగల్లా అక్రమ అరెస్టులు చేయించి ఎక్కడికక్కడ నాయకులను దూర ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అన్నారు. మిడ్ మానేరులో మత్స్య సంపదపై కన్నేసిన మల్టీ నేషనల్ కంపెనీలకు 300 ఎకరాల భూమిని అందించి పరిశ్రమ ఏర్పాటు చేయించి వాల్యూ ఆడిట్ ప్రొడక్ట్ కింద పెట్టాలని చూస్తున్నారని, ఒకవేళ అలా చేయాలనుకుంటే మత్స్యకారుల వద్ద నుండే మత్స్య సంపదను కొనుగోలు చేసి వారికి మంచి ధర వచ్చే విధంగా ఇండస్ట్రీ రావాలి తప్ప దోచుకునేందుకు రావద్దని ఆ ప్రాంత మత్స్యకారులు కోరుతున్నారని అన్నారు. నీళ్లమీద, నీటిలో సంపద మీద పూర్తి హక్కు మత్స్యకారులకే ఉంటుందని, వారి పొట్టగొట్టే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేశారు. ఎల్‌ఎండిలో ఫ్లోటింగ్ పేరుతో సోలార్ పవర్ పెట్టే ప్రయత్నం చేయగా ఆరోజు మేమే దాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పక్కన పెట్టామన్నారు. ఎక్కడా కూడా నీళ్లల్లో కరెంటు కోసం ఫ్లోటింగ్ పెట్టవద్దని డిమాండ్ చేశారు. అంతగా చేయాలనుకుంటే వృధాగా ఉన్న భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలి తప్ప నీళ్లల్లో మత్స్యకారులకు నష్టం కలిగేలా పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ, నాయకులు ఉన్నారు.

## అంధత్వ నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు

**- జడ్పిటిసి పూర్మాని మంజుల, ఎంపిపి పడగల మానస**




**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శునరకవారం జడ్పిటిసి పూర్మాని మంజుల, ఎంపిపి పడగల మానసలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా అంధత్వ నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపిపి పడిగెల మానస రాజు, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, డాక్టర్ స్నేహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**- కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం**





**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరయ్యారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే సరఫరా చేస్తుందని అన్నారు. అంతేకాకుండా రైతులకు పెట్టుబడి సహాయం అందించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతుల బీమా ద్వారా రైతు మృతి చెందితే వారి కుటుంబాల్లో ప్రభుత్వం ఈ పథకం ద్వారా వెలుగులు నింపుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రైతాంగానికి ఓ వరం అని, ఒకప్పుడు బీడు భూములుగా ఉన్న తెలంగాణ ప్రాంతం ఈ ప్రాజెక్ట్‌తో సస్యశ్యామలంగా మారాయని అన్నారు. దేశ రైతాంగం సిఎం కెసిఆర్ పాలనను కోరుకుంటుందని, దేశ రాజకీయాల్లో సిఎం కెసిఆర్ రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపిపిలు రాచకొండ లక్ష్మి, జక్కుల ముత్తయ్య, కొండ శంకర్, జడ్పిటిసిలు తగరం సుమలత, చెలుకల స్వర్ణలత, సర్పంచ్‌లు నీలం సరిత, ఎండి.మంజూరు, మైదం కుమార్, పొశం ఓదెలు యాదవ్, ఎంపిటిసిలు బోనాల వెంకటస్వామి, కోలేటి చంద్రశేఖర్, నాయకులు కిషన్ రెడ్డి, పీట్ల గోపాల్, శంకేసి రవీందర్,పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్ తదితరులున్నారు.

# కళారంగానికి పుట్టినిల్లు రామగుండం

- దసరా సినిమా విజయవంతం కావాలి - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆకాంక్ష
- పాల్గొన్న దసరా సినిమా దర్శకుడు శ్రీకాంత్, అంజనీ పుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్
- ఘనంగా హీరో నాని పుట్టిన రోజు వేడుకలు




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతం కళలకు, కళాకారులకు పుట్టిన ఇల్లులాంటిదని, కళలను గౌరవించడం మన సాంప్రదాయమైన అలవాటని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన శ్రీకాంత్ ఓదెల సినీ రంగంలో అభివృద్ధి చెందడంతోపాటు ఒక గొప్ప సాంప్రదాయ సినిమాకు దర్శకత్వం వహించడం ఈ ప్రాంతానికే గర్వకారణమని ఎమ్మెల్యే కొనియాడారు. శ్రీకాంత్ నిర్మించిన దసరా సినిమా హీరో నేచురల్ స్టార్ నాని పుట్టిన రోజు సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ ఇంత పెద్ద సినిమాకు దర్శకత్వం వహించడం లాంటి అరుదైన అవకాశం లభించడం, అది కూడా టాప్ హీరో, హీరోయిన్‌లతో ఒక పెద్ద సినిమాకు దర్శకత్వం వహించడం మామూలు అవకాశం కాదని, ఆ గొప్ప అవకాశాన్ని మనం కూడా అవకాశంగా తీసుకొని సినిమా వంద రోజుల కంటే డబుల్ సెంచరీ చేయించడానికి మనమందరం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం కళారంగానికి పుట్టినిల్లని, ఈ ప్రాంత వాసులు తమ ప్రతిభను చాటి ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చారని, దసరా సినిమాకి వీర్లపల్లి వాసి ఓదెల శ్రీకాంత్ దర్శకత్వం వహించడం సంతోషకరమని అన్నారు. రామగుండం ప్రాంతానికి చెందిన ఎందరో కళాకారులు సినిమాల్లో నటిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. వీర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ దసరా సినిమాకు దర్శకత్వం చేయడం మనందరికి గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, దర్శకుడు ఓదెల శ్రీకాంత్, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, జబర్దస్త్ ఫేమ్ కొంరక్క, కార్పొరేటర్ మేకల సదానందం, పాముకుంట్ల భాస్కర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్, నాయకులు అడ్డాల రామస్వామి, తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజు, మంథని సంపత్, నాయిని హరీష్, పర్లపల్లి రవి, దసరా సినిమా టీం సభ్యులు రోహిత్ రాజు, టి.మహేందర్, ప్రశాంత్, నాగరాజు తదితరులున్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకం




**ముత్తారం, ప్రభాతవార్త:** జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని పలువురు వక్తలు అన్నారు. ముత్తారం మండలంలోని కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు బోయిని శ్రావణ్ కుమార్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని, పరీక్షా కాలంలో విద్యార్థినీల్లో భయాందోళను తొలగించేందుకు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థినీ ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.కమల, విద్యార్థినీలు, అధ్యాపకులున్నారు.

# అక్రమ కబ్జాలకు అడ్డాగా జమ్మికుంట

- ప్రభుత్వ భూమిని బిస్కెట్ మాదిరిగా తింటున్న వైనం
- పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్న నాయకులు
- పత్రికల్లో వచ్చిన కథనాలకు కూడా భయపడని భూ కబ్జాదారులు
- అధికారుల, నాయకుల అండదండతోనే ఈ తతంగం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ జమ్మికుంట మున్సిపాలిటీ అని చెప్పవచ్చు. ఇక్కడ భూములకు రెక్కలు రావడంతో కొంతమంది స్థానిక నాయకులు అధికార పార్టీ నేతల అండదండలతో కబ్జాలు చేస్తూ కోట్లకు పరిగెత్తుతున్నారు. ప్రభుత్వ భూములకు ప్రైవేటు భూములకు మున్సిపల్ పరిధిలో రెక్కలు రావడంతో ఎక్కడ సందు దొరికితే అక్కడ గుడిసెలు వేస్తూ అక్రమించుకుని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. అక్రమార్కులకు అండగా స్థానికులు, నాయకులు, అధికారులు సహకరించడం కనబడుతుంది. భూ కబ్జాలపై పత్రికలో కథనాలు రాసిన స్పందించే నాయకుడు లేరు, అధికారులు లేరు. అంటే అక్రమార్కులకు అండగా జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర స్థాయి నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు స్థానికంగా జోరుగా ప్రచారం జరుగుతంది. మేము ఏం చేసినా మమ్మల్ని అడిగే నాథుడే లేదని వారి ధీమా, ఒకప్పుడు టూ వీలర్ లేని నాయకులు నేడు కార్లు, బంగ్లాలు, ఏసిలు మైంటైన్ చేస్తూ ఎంతో ఎత్తుకు ఎదిగిపోయారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ భూమి ఎంత ఉందో, ఎంత కబ్జా చేశారో ఒక్కసారి జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుంటే కోట్లాది రూపాయల విలువైన భూమి ప్రభుత్వానికి దక్కుతుంది. అక్రమదారులపై చర్యలు తీసుకోవడానికి ఏ ప్రభుత్వ శాఖ కూడా ముందుకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వివిధ పత్రికల్లో భూ కబ్జాలపై వరుస కథనాలు వచ్చినప్పటికి వారిపై చర్యలు తీసుకోకపోవడం స్థానికంగా చర్చ జరుగుతుంది. పైగా కథనాలు రాసిన విలేకరులపై బూతు పురాణం మొదలుపెట్టడం ఇక్కడ పరిపాటే అయింది. కానీ అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి పట్టణంలోని కొంత మంది సామాజిక కార్యకర్తలు హైకోర్టును ఆశ్రయించే విధంగా ముందుకు సాగుతున్నారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉండి ఈ చర్యకు కోరుకుంటున్నామని అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించే వారు కరువయ్యారని మాకు న్యాయం జరగాలంటే కోర్టులే దిక్కని, బాధితులు వాపోతున్నారు. నాడు నిలువ నీడలేని వ్యక్తులు నేడు కోట్లకు పరిగెత్తడం కనబడుతుంది. లేని వాడు చిన్న గుడిసె వేసుకుంటే నానా రభస చేసే అధికారలు కోట్లాది రూపాయల విలువైన భూమిని కబ్జాలు చేసి అమ్ముకుంటుంటే పట్టించుకోవడం లేదు అంటే ఇందులో ఎవరి వాటా ఎంత అనేది తెలుస్తుంది. హైకోర్టు స్పందిస్తే గాని న్యాయం జరిగేటట్టు లేదని బాధితులు లబోదిబోమంటున్నారు. ఏదేమైనా పట్టణంలోని ప్రభుత్వ భూమిని కబ్జాకోరుల నుండి కాపాడి లేని వారికి పంచి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.





## నర్సరీ పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన డీఎల్పీఓ



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి, డంపింగ్ యార్డ్, వైకుంఠాదామంలను శుక్రవారం డిఎల్పిఒ ప్రసాద్ పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా నీటి తడి ఆరిపోకుండా నర్సరీ, పల్లె ప్రకృతి మొక్కలను సంరక్షించాలని పంచాయితీ కార్యదర్శి హేమలతకు సూచించారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళకు ఇంకుడు గుంతలు నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజగంగు, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్ పాల్గొన్నారు.

## హైకోర్టు లైజనింగ్ అధికారిగా ఎండి వకీల్



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ప్రభుత్వ శాఖలకు హైకోర్టు లైజనింగ్ అధికారిగా నాయబ్ తహశీల్దార్ మహమ్మద్ వకీల్‌ను నియమిస్తూ కలెక్టర్ యాస్మిన్ బాష ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నాయబ్ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వకీల్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయ్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా టి.ఉద్యోగుల జేఏసి కో చైర్మన్‌గా ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.ఆయన నియామకంపై కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున,ట్రెసా రాష్ట్ర కార్యదర్శి కాళీ చరణ్, జిల్లా ఉర్దూ అధికారి కాలీమోద్దిన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, టిపెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, ట్రెసా జిల్లా కార్యదర్శి చెలుకల కృష్ణ, నాల్గవ తరగతి టిఎన్జీవో సంఘం రాష్ట్ర నేత ముజాహిద్ ఖాన్, ట్రెసా, టిఎన్జీవో, టీ పెన్షనర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

## స్వల్ప తేడాతో నిలకడగా కొనసాగుతున్న పత్తి ధరలు

- గరిష్ట పత్తి ధర రూ. 7800

**జమ్మికుంట, ప్రభాత వార్త:** అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయి. కొద్ది రోజులుగా స్వల్ప తేడాతో పత్తి ధరలు కొనసాగుతున్నాయి. నిలకడ లేని పత్తి ధరలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని అమ్ముకోవాలో లేక నిలువ చేసుకోవాలో అర్థం కానీ పరిస్థితుల్లో రైతులు అమోమయానికి గురి అవుతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో శుక్రవారం గరిష్ఠ పత్తి ధర రూ. 7800 పలికింది. మార్కెట్ యార్డుకు 132 వాహనాలలో రైతులు 1881 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్ కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 7800, మోడల్ ధర రూ. 7500, కనిష్ట ధర రూ. 7000 పలికింది. 16 మంది రైతులు 18 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7300, మోడల్ ధర రూ. 7200, కనిష్ట ధర రూ. 5800 చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 7800, కనిష్ట ధర రూ. 5800 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు. శని, ఆదివారములు మార్కెట్ యార్డ్‌కు సెలవు తిరిగి సోమవారం పత్తి మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**వేములవాడ, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళికాబద్ధంగా కృష చేసినప్పుడు ఎంచుకున్న విజయాలను సాధిస్తారని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజగోపాల్ అన్నారు. శుక్రవారం కళాశాలలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఆటిట్యూడ్ మరియు రీజనింగ్ అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ ప్రగతిలో సృజనాత్మకత, క్లిష్టమైన ఆలోచన విధానం, నాయకత్వ లక్షణాలు, సానుకూల వైఖరి, బృందంగా పనిచేయడం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే తత్వం ఉండాలన్నారు. సిరిసిల్ల టాస్క్ మేనేజర్ గూడూరి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ సాధనలో మానసిక సామర్థ్యం, యోగ్యత, అంకగణిత తార్కికం అత్యవసరమన్నారు. తెలంగాణ గ్రూపు పరీక్షలకు, ఇతర పోటీ




పరీక్షలకు ఈ అంశాలపై పట్టు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి శ్రీదేవి, కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ దాసరి సాగర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి విజయ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చందుర్తి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1990 పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి వైద్యానికి ఆర్థికసాయం అందించారు. విజయ భర్త చందుర్తి పాఠశాలలో చదువుకొనగా లక్ష్మణ్ తోటి స్నేహితులు 32 సంవత్సరాల తర్వాత ఆర్థికసాయం అందించారు. గతేడాదే పూర్వ విద్యార్థుల సమావేశం జరుపుకొని మేముసైతం అంటూ అవసరమైన వారికి సాయం అందించడానికి పూర్వ విద్యార్థుల సంఘం 1990 ఏర్పాటు చేసుకున్నారు. మిత్రుడి భార్య క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని శుక్రవారం చికిత్స పొందుతున్న చల్మెడ ఆనందరావు క్యాన్సర్ హాస్పిటల్ కరీంనగర్‌కు వెళ్లి ఆమె దైన్య పరిస్థితి చూసిన మిత్రులు ఈగ శ్రీనివాస్, బీరెల్లి రామారావు తాటికొండ కృష్ణహరి చలించిపోయారు. వారికి మనోధైర్యం కల్పించి ఎన్ఆర్ఐ మిత్రుడు మోతె రాములు పంపించిన రూపాయలు 5 వేలు, ఇక్కడి మిత్రులు కలిసి 20 వేలు నగదు రూపంలో అందించారు. లక్ష్మణ్ భార్యకు సాయం అందించి చిన్ననాటి మిత్రులను అభినందించారు.

# వైభవంగా సౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- మహోత్సవంలో పాల్గొన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శునరకవారం సౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. ఈ మేరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవమును పురస్కరించుకొని హోమాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ హాజరై సౌడలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, కొమురయ్య యాదవ్, ఎంపిటిసి



కుంటయ్య, మాజీ సర్పంచ్ అడగట్ల భాస్కర్, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల వ్యవధిలో రెండు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**- హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని నామాపూర్ గ్రామంలో కరెంటులో వోల్టేజీ సమస్యతో పంట పొలాలకు నిరంధక రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వెల్ముల విజయ రాంరెడ్డి సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన సెస్ డైరెక్టర్ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సెస్ ఏఈ మహేష్‌కు సూచించగా కేవలం వారం రోజుల వ్యవధిలో గ్రామంలో రెండు 63 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి ప్రారంభించగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్ముల విజయ రాంరెడ్డి, ఎంపిపి జనగామ శరత్‌రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, రైతులు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్**



**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపర్ల కోసం ప్రవేశపెట్టిన నట్టల మందు నివారణ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాసరావు అన్నారు. మండలంలో మల్యాల, లింగంపేట, కట్టలింగంపేట గ్రామాలలో గొర్రెల, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు మేకలకు వ్యాధులు సోకకుండా ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 1635 గొర్రెలు, 690 మేకలకు మొత్తం 2325 జీవాలకు నట్టల మందులు త్రాగించడం జరిగిందని పశువైద్యాధికారి నితిన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గొర్రెల కాపరులు, పశువైద్య సిబ్బంది బాలకృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

# గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో మూగజీవాలకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచి మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, మండల వైద్యాధికారులు కరుణశ్రీ, రాజు, వార్డు సభ్యులు రవి, యాదవ సంఘం అధ్యక్షులు వర్కల రమేష్, వైస్ ప్రెసిడెంట్ బొలవేని అనిల్ కుమార్, వర్కల మల్లేశం, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్గల్ బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్ట రాకేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గౌడ సోదరులు, రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నా ఎల్లమ్మ గుడి వద్ద బ్రిడ్జిని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. మామిడిపల్లి-ఎన్గల్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మిస్తామని చెప్పి మర్చిపోయిన ఎమ్మెల్యేకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పకిడె నాగేశం, లింగంపల్లి నవీన్‌లు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి మొకిలె విజేందర్, బూత్ అధ్యక్షులు పకిడె శ్రీకాంత్, పెరుక గంగరాజు, సిర్రం తిరుపతి, నాయకులు బోరుగాయ ప్రవీణ్, బోరుగాయ కమలాకర్, మడమటి మల్లేశం, లాండే అరవింద్, పకిడే హరీష్, పకిడే ఉదయ్, కుడుతల రాజు, మెరుపుల ప్రశాంత్,పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు**

మంథని - ప్రభాతవార్త



శ్రీపాదట్రస్టు చైర్మన్ మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను శుక్రవారం మంథనిలో కాంగ్రెస్, యూత్ కాం గ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బారికేకేను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఇనుముల సతీష్, ఆజీంఖాన్, రావికంటి సతీష్, జంజర్ల శేఖర్, పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, మద్దెల రాజయ్య, మంథని సత్యం, నిహారిక, నాగుల రాజయ్య, దొరగోర్ల శ్రీనివాస్, సీమంతుల ఓదెలు, అయిలి ప్రసాద్, రాం రాజశేఖర్, పోగుల శేఖర్, అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో**

యువనాయకుడు శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**విద్యార్థులకు పరీక్షప్యాడ్లు పంపిణీ**

మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, పెన్నులను యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండ కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావుతో పాటు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

**నాగారం గ్రామంలో..**

శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మది నోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు రాం రాజశేఖర్, మద్దెల చంటయ్య, నాయకులు రేగళ్ల మహేశ్, ఇందారపు అనిల్, రవితేజ, కిషోర్, బాపు, పోల్‌రాజ్, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## శ్రద్ధాంజలి ఘటించిన సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కేంద్ర కార్యవర్గం

గోదావరిఖని, ప్రభాతవార్త



సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కేంద్ర కార్యవర్గ సమావేశం గోదావరిఖనిలోని కార్యాలయంలో అధ్యక్షులు పిటి.స్వామి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూరెల్ల వెంకటేశం మృతి పట్ల కార్యవర్గం తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్‌కు, సీనియర్ సిటిజన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌కు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జి.సత్తయ్య, నాయకులు మాధవ రెడ్డి, లింగమూర్తి, జైహింద్, సత్యనారాయణ రెడ్డి, జాకా, రామచందర్, ఎల్లాగౌడ్, నాగరాజు తదితరులున్నారు.

## స్ఫూర్తి వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఆరెల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. శ్రీనుబాబు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇన్‌ఛార్జి శనిగరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాశిపాక ప్రశాంత్, బొంకూరి సన్నీ, పెద్దపల్లి మండల ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్‌కుమార్, పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మడబోయిన రాజ్‌కుమార్ యాదవ్, మథని బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్, ఉప సర్పంచ్ ఎలిగేటి నరేష్, మంథని మండల యూత్ ఉపాధ్యక్షులు కొయ్యల దేవేందర్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## గాయత్రిలో టిబిపై అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త




జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో శుక్రవారం ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా టిబి ఆఫీసర్ కె.సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో టిబి లక్షణాలు ఎక్కువగా కనబడుతున్న సందర్భంగా వారికి టిబిపై అవగాహన రావడానికి ఎలా ప్రయత్నించాలి, టిబి ఏ కారణాల వల్ల వస్తుందని, దానిని అరికట్టడానికి ఏం చేయాలనే దానిపై విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.ప్రభాకర్, టిబి సూపర్ వైజర్ తిరుపతి, గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు తదితరులున్నారు.

## ఆమె నేత్రాలు సజీవం

పెద్దపల్లి, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రగతి నగర్‌కు చెందిన బత్తుల సుశీల శుక్రవారం మరణించడంతో ఆమె కుమారుడు లయన్ బత్తుల రమేష్ లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ మాతృమూర్తి బత్తుల సుశీల నేత్రాలు సజీవంగా ఉండాలని ఉద్దేశ్యంతో ఇతరులకు కంటి చూపును ప్రసాదించాలని మంచి ఉద్దేశ్యంతో నేత్రాలను లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ వారి ద్వారా సేకరించి హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరుస్తూ వారి యొక్క మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ సభ్యులు కంకటి శ్రీనివాస్, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఓ వరం సిఎం సహాయ నిధి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త



అనారోగ్య బాధితులకు ఓ వరం సిఎం సహాయ నిధి అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పాలకుర్తి మండలం పుట్నూర్‌కు చెందిన పొన్నం సత్తమ్మకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద లక్ష రూపాయల విలువజేసే ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని పేద అనారోగ్య బాధితుల కోసం సిఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు రావుల సాగర్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డులో పట్టణ ప్రగతి మున్సిపల్ సాధారణ నిధులు 19.3లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. 17వ వార్డులోని ఈద్గా కాలనీ హైటెక్ సిటీలో 4లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణంకు పనులను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య చిరంజీవి, కొలిపాక నర్సయ్య, కొలిపాక సంపత్, రాజేశం, శంకర్, మొగిలి, తిరుపతి, రమేష్, రాము, శివ, నర్సయ్య, శ్రీనివాస్, సంజీవ్, సతీష్, సుధాకర్, రాంప్రసాద్, శంకర్, తాళ్ల కల్యాణ్, మున్సిపల్ అధికారులు, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరుగు పందెం పోటీలకు ట్రినిటి సిబిఎస్ఈ విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లిలో నిర్వహించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి పోటీల్లో ట్రినిటి సిబిఎస్ఈ విద్యార్థి రిజ్వాన్ ప్రతిభ కనబరిచి అండర్ 14 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ట్రినిటి చైర్మన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వారికి శిక్షణ అందిస్తూ రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నమాల, వైస్ ప్రిన్సిపాల్ అపరాజిత, పిఈటి అజయ్, ఉపాధ్యాయులున్నారు.

# తెలంగాణ రాష్ట్రం వచ్చాక రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం

## - హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి భూమి పూజ

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుంటా జలపాతానికి వెళ్లే దారిలో సవర్గావ్ వద్ద హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.3కోట్ల 30లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్యఅతిథులుగా హాజరై బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే బాపురావు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మళ్లీ ప్రజలు ఇటువంటి ఇబ్బందులకు గురికావద్దని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మూడు కోట్ల 30లక్షల బ్రిడ్జి మంజూరు చేయించడం జరిగింది. మూడు కోట్ల 30లక్షలతో నిర్మించబడే హై లెవల్ వంతెన పూర్తయిన తర్వాత కుంటల జలపాతానికి పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని చెప్పు కొచ్చారు. భారతదేశంలోని ఎక్కడ లేని విధంగా రైతులకు 24గంటల కరెంట్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పోడు భూములకు పట్టాలు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే ఈ పట్టాలను అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్



రుక్మాన్‌సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న, మార్కెట్ డైరెక్టర్ కిరణ కుమార్‌రెడ్డి, ఎమ్మార్వో పవన్‌చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఏపీఓ వసంత్, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, సవర్గం సర్పంచ్ కళ్యాణి మహేందర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# భక్త జనమయమైన బరంపూర్ వెంకన్న కొండ

## -వేలాది మంది నడుమ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం -తిరుపతిని తలపించిన బరంపూర్ గుట్ట శ్రీనివాసుని జాతర

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానంగా ఆదిలాబాద్ జిల్లా వాసులు పిలుచుకునే బరంపూర్ కొండపై వెలిసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం వేలాది మంది భక్తులతో కిక్కిరిపోయింది. తలమడుగు మండలంలోని బరంపూర్ కొండపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో భక్తుల కొలాహలం నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు వేద పండితుల మంత్రచరణల మధ్య శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించారు. పలువురు దంపతులతో సుదర్శన యాగం నిర్వహించి, నూతన విగ్రహాలు ప్రతిష్ట చేశారు. ప్రతి ఏడాదిలాగే అర్లి(కె) గ్రామస్తులు ఆలివేలు మంగమ్మ తరపున తొలి బొట్టు మెట్టెలు బంగారు ఆభరణాల సార్లతో ఆలయంలో సమర్పిస్తారు. ఈ గుట్టపై వెలసిన వెంకటేశ్వరుని చూడడానికి ప్రతి శనివారం అనేక మంది భక్తులు విచ్చేస్తూనే ఉంటారు. మూడు రోజుల నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి కాకుండా ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి స్వామివారి కృపాకటాక్షాలను మంత్రముద్దులే స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందని నమ్ముకుంటూ వేలాది మంది భక్తులు శుక్రవారం రోజు సాయంత్రం వెంకటేశ్వర స్వామి రథోత్సవానికి హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారులు, యువకులు సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజ కార్యక్రమాలు చేసి స్వామి వారి లడ్డూ వేలాన్ని చేతి తిరిగి స్వామివారిని గుట్టపై ఎక్కించారు. ఈ ఏడాది కొండపై సెల్ఫీ పాయింట్ పెట్టడంతో వేలాది మంది భక్తులు అక్కడ ఫోటోలను దిగుగూ వారి వారి మొబైల్‌లో సోషల్ మీడియాలో వారి ఫోటోలను వైరల్ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లాలోని నలుమూలలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద మొత్తంలో హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# మాయ మాటలతో ప్రజలు మోసగిస్తున్నారు

తాంసి, ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిధులు అందజేస్తుంటే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం తామే నిధులను అందజేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటుందని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. శుక్రవారం తాంసి మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్నర్ సమావేశానికి ఎంపీ సోయం బాపురావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీజేపీ పార్టీ



శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థానిక ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశానికి హాజరైన ఎంపీ సోయం బాపురావుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి యువతను మోసగించారన్నారు. రాబోయే రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ ప్రబారి కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సామ సంతోష్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రత్నాకర్, కేసీ భార్గవ్, రాజుయాదవ్, తాంసి, భీంపూర్, మండలల కన్వీనర్లు ప్రవీణ్‌రెడ్డి, రామారావు, రాకేష్, విలాస్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు రితేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని బింజితండా గ్రామంలో ప్రజా గోస-బీజేపీ భరోసా అనే ప్రచారంతో పర్యటించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం పక్కన పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసిన డబుల్ బెడ్ రూమ్, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు తయారయ్యాయన్నారు. ఈదొరల పాలనకు ప్రజలే అంతం చేయాలన్నారు. అనంతరం బింజితండా గ్రామస్తులతో ముచ్చటించి గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకొని కచ్చితంగా సమస్యలను ఐకమాండ్‌కి పంపించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం ఏర్పడుతుందని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ దీపక్‌సింగ్, శేషవత్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుల మరప రాజు, బీజేపీ మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగు, డొంగర్‌గావ్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి జాదవ్ ధనరాజ్, బూత్ లెవల్ అధ్యక్షుడు జాదవ్ వినోద్, జాదవ్ ప్రకాష్, అచ్చనాయక్, లింబాజీ, సంతోష్, అర్జున్, బీర్సావ్ పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఈర్ల స్వామి గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి, గ్రీన్ ఇండియా చాలెంజ్ డైరెక్టర్ బాధవత్ పూర్ణచందర్ నాయక్‌తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబా శ్యాం, శివ ఉన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్‌లోని హార్కపూర్‌లో జాదవ్ ప్ర మోద్ నూతన గృహ ప్రవేశానికి ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట డాక్టర్ నారాయణ, జాదవ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాపురావు మాటాడుతూ సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలోని లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కొత్త కొత్త కార్యక్రమాల ద్వారా ప్రజలకు సహాయ పడుతున్నారన్నారు. కంటి వైద్య శిబిరం కానీ దళిత బంధువు, షాదీముబారక్ లాంటిది ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, ఎమ్మార్వో పవన్ చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మన్‌సింగ్, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గౌరాపూర్ గ్రామానికి చెందిన సుర్పం మాదవ్ (మాజీ ఆర్టీసీ ఉద్యోగి) నూతన గృహ ప్రవేశానికి శుక్రవారం మాజీ మంత్రి గొడం నగేష్ హాజరయ్యారు. వారి వెంట నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, మాజీ ఎంపీపీ కనక తుకారాం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కనక హనుమంతురావు, గ్రామ పటేల్, మాజీ సర్పంచ్ మడావి సుంగు ,గెడం విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను గడువులోగా పూర్తిచేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతి కుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాల్లో రెండు పడకగదుల నిర్మాణం, 58,59,76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్‌ఫామ్ సాగుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ ప్రొఫార్మ 1 కింద వివరాలు సేకరించిన భూముల పరిశీలన, పట్టాల పంపిణీ మార్చి చివరి వరకు పూర్తి చేయాలన్నారు. డిఎల్‌సి వద్ద పెండింగ్‌లో ఉన్న పోడు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పోడు భూముల పట్టాపాస్ పుస్తకాలు ముద్రించి పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. నివేదికలు తయారుచేయాలని సీఎస్ కలెక్టర్‌లకు ఆదేశించారు. ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, కళ్లద్దాల పంపిణీ పూర్తిచేసి వివరాలను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. జీహెచ్‌ఎంసి మినహాయించి పట్టణాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం మరో 21 వేల 787 మంది లబ్ధిదారులకు ఎంపిక చేయాల్సి ఉందని, జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన ఎంపికచేసి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ ప్రక్రియ మరో వారం, పది రోజుల్లో పూర్తి



చేయాలని సీఎస్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగుకింద ఏర్పాటుచేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణకు హరితహారం కింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, దీనిపై కార్యాచరణ అమలు చేయాలని సీఎస్ అన్నారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ గడువులోగా లక్ష్యాలను పూర్తిచేస్తామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, డిఎస్‌వో శ్రీనివాస్, డిటిడబ్ల్యువో సౌజన్య పాల్గొన్నారు.

# సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని దివ్యాగార్డెన్ సమీపంలో శుక్రవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారకు. అనంతరం మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్‌సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శ నీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతో కృషి చేశారని, వారి అభివృద్ధికి తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడినఇ ఆయన సేవలను కొనియాడారు. బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను దేశంలో ఎక్కడాలేనివిధంగా అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవాలాల్ జయంతి వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి గిరిజనులపై ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుకుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జగదాంబ సేవాలాల్ మందిరానికి రూ.3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఒక కోటి రూపాయలతో నిర్మల్ బంజారా భవన్ నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్, వేణుగోపాలచారి, సేవాలాల్ ధర్మ ప్రచార ఆడే ప్రేమ్‌సింగ్, వెంకట్‌రావు, తుకారాం, జడ్పిటిసి జానుభాయ్, రాథోడ్ రోహిదాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రజలు ఎవరూ కూడా కంటి సమస్యలతో బాధపడవద్దనే ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎంపిపి అక్షర అనిల్, జడ్పిటిసి రమణరెడ్డి అన్నారు. దిలావర్‌పూర్ మండలంలోని బన్సపెల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వంద రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్షర అనీల్, జడ్పిటిసి తక్కల రమణరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ రమణరెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ విక్రమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫంక్షన్‌హాల్‌లో భారీ అగ్ని ప్రమాదం

సారంగాపూర్, ప్రభాతవార్త :





నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ ఎక్స్‌రోడ్ సమీపంలో గల సూర్య ఫంక్షన్‌హాల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బాధితుని కథనం ప్రకారం శుక్రవారం ఫంక్షన్‌హాల్‌లో పెళ్లి ఏర్పాట్లు చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఒక్కసారిగా చెలగరేగాయి. స్టోర్ రూమ్‌లో ఖాళీ సిలిండర్ పేలడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్ని ప్రమాదంలో ఫంక్షన్‌హాల్‌లో ఉన్న సామాన్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.30 లక్షల వరకు ఆస్థినష్టం జరిగిందని బాధితుడు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మంటలు ఆర్పే క్రమంలో అగ్నిమాపక సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.

# నిర్మల్ వార్త



## శనగల మిషన్‌లో పడి యువకుడి మృతి

ముధోల్, ప్రభాతవార్త :



శనగలు పడుతుండగా ప్రమాద వశాత్తు ఓ యువకుడు నూర్పిడి యంత్రంలో పడి మృతిచెందిన ఘటన నిర్మల్ జిల్లా ముధోల్ మండలం వితోలి గ్రామంలో జరిగింది. ముధోల్ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బేతుల జిల్లాకు చెందిన మనీష్ దూర్వే(22) గత నెలలో ఉపాది కోసం నూర్పిడి యంత్రంపై ఇక్కడికి వచ్చాడు. రోజు ఆ యంత్రంపై శనగలు పడుతూ ఉపాధి పొందుతున్నాడు. శుక్ర వారం గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించిన శెనగలు పడతుండగా ప్రమాదవశాత్తు ఆ యంత్రంలో పడి చనిపోయాడు. మృతునికి వరుసకు సోదరుడు అయిన శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మంత్రిని కలిసిన రిటైర్డ్ డీజీ తేజ్ కౌర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మంత్రి ఇంద్రకర ణ్‌రెడ్డిని ఆయన నివా సంలో శుక్రవారం రోజు రిటైర్డ్ డీజీ తేజ్ కౌర్ మీనన్ మర్యాదపూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛం అంద జేశారు. అలాగే అక్కడే ఉన్న ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కూడా ఆమె కలిశారు. ఈ సందర్బంగా వారు పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## డిఏవో పరీక్షకు ప్రత్యేక బస్సులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్(డిఏవో) పరీక్ష నేప థ్యంలో అభ్యర్థుల సౌకర్యార్థం 26వ తేదిన నిర్మల్ నుంచి కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్‌లకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. 26వ తేది ఉదయం 3.30 గంటలకు నిర్మల్ నఉంచి కరీంనగర్‌కు, 6.30 గంటల నుంచి నిజామా బాద్‌కు శనివారం రాత్రి నుంచే బస్సులు నడుపబడుతాయని ఆయన పేర్కొ న్నారు. అభ్యర్థులు ముందుగా డబ్లుడబ్లు డబ్లు.టిఎస్ ఆర్‌టిసి ఆన్‌లైన్. ఇన్ ద్వారా రిజర్వేషన్ చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## అవసరం మేరకు ఎరువులను వాడాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా మండలంలోని మాటేగామ్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో మండల వ్యవసాయ అధికారులతో , రైతులకు పంటలకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూమి నాణ్యతను బట్టి ఒక పంటకు ఒక ఎకరంకు ఎంత ఎరువులు అవసరం అవుతుందో అంతే వాడితే పంట దిగుబడి పెరుగుతుందన్నారు. అనవసరంగా ఎరువులు వాడకం వల్ల పంటలు దెబ్బతింటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండల వ్యవసాయ శాఖ అధికారి రామ్ చందర్ నాయక్‌తోపాటు ఏఈవోలు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

## -ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్కసుమన్



కలెక్టరేట్, ప్రభాతవార్త : వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పథకం క్రింద ప్రతి ఇంటి శుద్ధజలం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సి.ఈ, ఎస్‌జీ జ్ఞాన్కుమార్, నీటి పారుదలశాఖ ఈఈ.అంజన్ రావు, ఈఈ.(గ్రిడ్) మధుసూదన్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సత్యనారాయణలతో కలిసి మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని మారుమూల గ్రామాలకు సైతం త్రాగునీటీ సరఫరా జరిగే విధంగా చూడాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు అందించే విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత అధికారులు గుత్తేదారులు, ఏజేన్సీ ప్రతినిధుల సమన్వయంతో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మంచినీటి సరఫరాలో అసపత్వం వహించిన గుత్తేదారులను తొలగించి క్రొత్తవారిని నియమించి పనులను వేగవంతం చేయాలని, గ్రామాలలో నీటి సరఫరా అవుతున్న నల్లా కనెక్షన్ అంశంపై పర్యవేక్షిస్తూ దెబ్బతిన్న పైప్‌లైన్లు, లీకేజీల మరమత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, ఈ పనుల ప్రక్రియలో దెబ్బతిన్న రహదారులను వెంటనే నిర్మించాలని తెలిపారు. వార్డు, గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీటి సరఫరాలో తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ఎల్లప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో చెన్నూర్ నియోజకవర్గంలో 5మండలాలో 102 గ్రామసంచాయతీలు, 3 మున్సిపాలీటిల పరిధిలో 64 వార్డుల వారిగా మిషన్ భగీరథ, గ్రిడ్ పనులు కొనసాగుతున్నాయని, నియోజకవర్గ పరిధిలో 1వేయి 72 కిలోమిటర్ల మేర పైప్ లైన్ పనులు పూర్తి చేయడం జరిగింది. మెయిన్ గేటుకు సంబందించి 482 కిలొమిటర్ల పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయాని, ఇప్పటి వరకు 283 ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసి 67వేల 163 నివాసాలకు 2 లక్షల 62 వేల మంది ప్రజలకు త్రాగునీరు అందిచడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ పనులకు సంబంధించి ఇబ్బందులు తెలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ల ద్వారా ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు

## -ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్

నస్పూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ల ద్వారా ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్‌నేత , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, శాసన మండలి సభ్యులు విఠల్, మంచిర్యాల బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మార్చి 15వ తేదీలోపు ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్లో సుమారు 53వేల 428 చదరపు అడుగుల స్థలంలో భవన నిర్మాణం జరుగుతుందని, మొదటి అంతస్తులో సుమారు 50వేల చదరపు అడుగల నిర్మాణం జరుగుతుందని, మిగిలిన ఉన్న విద్యుత్, ఫర్నిచర్, పైప్‌లైన్ ఇతరత్రా పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులు నిర్మాణ పనులలో అవసరమైతే కూలీల సంఖ్యను పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికార వికేంద్రీకరణ చేస్తూ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అన్ని ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేసిందని, దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో గోదావరి నది మీదుగా అంతర్గాం వరకు వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుందని, టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 1లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు చెన్నూర్ ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టులతో రైతులకు సాగునీటికి కొరత లేకుండా పంట సాగు చేసుకుంటున్నారని, జిల్లాలో మూరుమూల గ్రామాలను కలుపూతు వంతెనలు, రహదారుల నిర్మాణంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మంచిర్యాల జిఆల్లాగా ఏఆర్పటు అయిన తరువాత అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. దేశంలో తలసరి ఆదాయంలో ప్రథమ స్థానం, పంటల దిగుబడిలో ద్వితీయ స్థానాలలో, ఐటి ఎగుమతులలో మొదటి స్థానాలలో ఉన్నామని, జాతీయ స్థాయిలో గ్రామాలకు అందించిన 20 అవార్డులలో 19 అవార్డులు రాష్ట్రానికి రావడం గర్వంగా ఉందని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ దేశంలో ముందంజలో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు కార్మికులంతా కలిసి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థల లాభాలలో 30శాతం వాటా కార్మికులకు అందించడం జరిగిందని కారుణ్య నియామకాలను పున:రుద్దరించి 15వేల మందికి పైగా సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల స్థాయి నుండి అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తలెఇపారు. జిల్లా అభివృద్ధిలో అధికార పథకాలను అర్హులైన వారికి అందించడలో విశేష కృషి చేస్తున్నారిన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు-భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంభంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే నాటక కరపత్రాలు ఆవిష్కరణ

మంచిర్యాల, ప్రభాతవార్త

భారతదేశంలోని గొప్ప సంఘసంస్కర్తలలో జ్యోతిబాపూలే ఆయన సతిమణి సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతిబింబించే టీ.వీ ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో కూడిన "సత్యశోధన" అనే నాటకంను సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరుపనున్న నాటకానికి సంబంధించిన కరప్రతాలను శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవరణలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి పూలే విద్యా కమిటి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూలే విగ్రహ సాధన కమిటీ బాధ్యులు మోత రామదాస్ కైలాసం, గుండేటి యోగేశ్వర్ ఇంఛార్జ్ హెచ్‌ఎం ఆసూరి వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుండేటి యోగేశ్వర్, మహేష్, నాగరాజు, గోలి మనోహర్, వర్మ, హరిదాస్ సునీతా దేవి, నీల్ కమల్, భాగ్యలక్ష్మి, రంగరాని, స్వప్న, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త



## సూర్యునితో పోటీపడి వెలుగుతున్న వీధీలైట్లు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి మార్కెట్లోని పలు ఏరియాలోని వీది లైట్లు సూర్యునితో పోటీపడి మరి నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. సామాన్య ప్రజలు ఒక నెల కరెంటు బిల్లు కట్టకుండా ఉంటే ఫైన్లు విధిస్తాం కనెక్షన్ కట్ చేస్తామని బెదిరించే కరెంటు సిబ్బందికి వీధి లైట్లకు ఖర్చు అయ్యే కరెంటు బిల్లులు ఎక్కడ నుండి వసూ లు చేస్తున్నారని ప్రజల సొమ్మును ఈ విధంగా గవర్నమెంట్ ఉద్యోగులు వృధా చేస్తున్నా కానీ సంబంధిత అధికారులు వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సామాన్య ప్రజలకు ఒక న్యాయం వారికి ఒక న్యాయమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మెగా వైద్య శిబిర పోస్టర్‌నుఆవిష్కరించిన ఎమ్మెల్యే

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఈ నెల 26న ఆర్కే సిఓఏ క్లబ్‌లో బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గం॥వరకు జరుగబోయే ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్, జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసని తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మెగా శిబిరంలో అపోలో రిచ్, మెడిలైఫ్ హాస్పిటల్స్ సంబంధించిన డాక్టర్‌లు పాల్గొంటారన్నారు. బిపి, షుగర్, కార్డియాలజీ ఆర్థోపెడిక్, నూరాలజీ, యురాలజీ, పెప్టాలజీ, ఈఎన్‌టి, డెంటల్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మున్సిపల్ చైర్మన్ జంగంఒ కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు బీఆర్ఎస్ పట్టణ ఇంఛార్జ గాండ్ల సమ్మయ్య, స్థానిక కౌన్సిలర్లు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్‌కెఎస్ మంచిర్యాల నూతన పట్టణ కమిటీ ఎన్నిక

మంచిర్యాల, ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గురువరం రోజు బిఎన్ ఆర్‌కెఎస్ మంచిర్యాల జిల్లా పట్టణ కమిటీని మంచిర్యాల జిల్లా బిఎన్ ఆర్‌కెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరయ్య, ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు పడాల రామన్న కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో 12 రంగా కార్మిక సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పట్టన అధ్యక్షులు పడాల రామన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలను కార్మికులకు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ కమిటీ సభ్యలు 12 సంఘాల కార్మిక సభ్యులందరూ పాల్గొన్నారు.

## పూలే నాటక ప్రదర్శన కరపత్రాలు ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ఈ నెల 27న మంచిర్యాలలో జరగబోయే మహాత్మ జ్యోతిబాఫూలే జీవితం పై నాటక ప్రదర్శన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివిధ సామాజిక న్యాయ సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం రోజున రామకృష్ణాపూర్‌లో నాటక ప్రదర్శన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో సోమవారం సాయంత్రం 6 గంటలకు సత్యశోధన నాటకంలో భాగంగా మహాత్మాఫూలే, సావిత్రిబాయి ఫూలేలు సాగించిన సామాజిక న్యాయ ఉద్యమాలు, వారి పోరాటాల గురించి ఈ నాటకం ద్వారా వివరించడం జరుగుతుందని వారు అన్నారు.మంచిర్యాల జిల్లాలోని అన్ని వర్గల ప్రజలు ఈ నాటక ప్రదర్శనకు హాజరై మహాత్మఫూలే జీవితం పోరాటాలు అందించే సందేశాన్ని స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు.

# కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని జైత్పూర్ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం జిల్లాలో 26 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి 26 బృందాల ద్వారా ప్రతీ రోజు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జనవరి 19వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు సిలబస్ రివిజన్ చేయాలని, నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిఓ శివకుమార్, సిబ్బంది, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భాజపా అధికారంలోకి రాగానే పోడు రైతులకు శాశ్వత పరిష్కారం

బెజ్జూర్,ప్రభాతవార్త :

మండలంలోని రెబ్బెన, సలుగుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాగోస-బీజేపీ భరోసా శక్తి కేంద్రాల సమావేశంలో సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పోడు సమస్యలను జటిలం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. పోడు పట్టాలు అని ఎన్నికల ముందు డ్రామాలు మొదలు పెట్టారని అన్నారు. ఒకవైపు ఫారెస్టు అధికారులను ఉసిగొలిపి ఇంకోవైపు రైతులను పట్టాలిస్తామని ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం కనుగొని గిరిజనులకు, గిరిజనేతరులకు సైతం పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభారి రాజమౌళి, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చప్పిడ ఇసత్యనారాయణ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, భాజపా మండల అధ్యక్షుడు జాడి దిగంబర్, మండ ఇంచార్జి సమీర్ గుప్తా, సింగిల్ విండో డైరెక్టర్ తేలే బాపు, సర్పంచ్ కారెం వనిత, సునిత, చాకటి విజయ్, ఎంపిటిసి దహెగామ శంకరమ్మ, పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ నాయకులు వెంకటేష్, వసీఉల్లాఖాన్, తిరుపతి, నాగేష్, మల్లేష్, తిరుపతిగౌడ్, దిలిప్, వెంకన్న,



రాజారాం, నాయకులు కిష్టయ్య, శ్యాంసుందర్, మురళిగౌడ్, వెంకటేష్, భీంరావు, మహేందర్, భీక్షపతి, కార్తిక్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కోనేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని మర్తిడి గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన కోనేరు యువసేన యూత్ క్రీడోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ప్రథమ బహుమతి ఎసెన్వాయి జట్టుకు, ద్వితీయ బహుమతి మర్తిడి జట్టుకు జడ్పిటిసి పంద్రం పుష్పలత, కోఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడెం సకారాం, సర్పంచ్‌లు బొర్కుట్ లీల-తులసిరామ్, గుండయ్య, ఎంపిటిసి వెంకన్న, నాయకులు శ్రీనివాస్, రాజారాం, శ్రీను, అజీమ్ ఖాన్,లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

జైనూర్, ప్రభాతవార్త :



ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వీఓఏల సంఘం జిల్లా అధ్యక్ష రాలు జ్యోతి, సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల ఐకేపీ వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భరత్,రవీందర్, బాబులాల్, భగవంత్‌రావు, సురేష్, నీలకంఠ్ పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత

దహెగాం, ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని చౌక గ్రామంలో అనాథలైన పిల్లలకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుకర్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వారి కుటుంబంలో రాజుకు వేలి ముద్రలు పడకపోవడంతో రేషన్ బియ్యం రావడం లేదని అతనిని ఆధార్ కేంద్రానికి పంపించి వేలి ముద్రలు అప్‌డేట్ చేయిస్తామని వచ్చే నెలలో రేషన్ బియ్యం వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇద్దరు చిన్న బాలల చదువుల గురించి కుంటలమానేపల్లి ఆశ్రమ పాఠశాలలో చేర్పిస్తామని, అలాగే పెద్ద బాలికని స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో చేర్పిస్తామని, ఎస్ఓతో మాట్లాడానని అన్నారు. రాజు కుటుంబం పేరుమీద అర ఎకరం భూమి ఉందని ఆ విషయం నా దృష్టికి తీసుకువచ్చారని రాజు వాళ్ల తండ్రి మరణించడంతో తండ్రి మరణ ధృవీకరణ పత్రం తీసుకువచ్చిన తర్వాత విరాసత్ చేస్తామని అన్నారు. అనాథ పిల్లలను ఆదుకోవడానికి దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ బక్కయ్య, ఆర్ఐ నాందేవ్, కాగజ్‌నగర్ వాస్తవ్యులు ఎండి అమీజ్, తదితరులు పాల్గొన్నారు.

## 11 తెగలను ఎస్టీ జాబితాలో చేరిస్తే మలి దశ ఉద్యమం

జైనూర్, ప్రభాతవార్త :

ఎస్టీ జాబితాలో మరో 11 తెగలను చేర్పిస్తు మలిదశ ఉద్యమం చేపడతామని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం శంకర్ అన్నారు. శుక్రవారం జైనూర్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో మరో 11 తెగలను కల్పుతూ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాలు చేసిందని ఇది సరికాదన్నారు. తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో మలిదశ ఉద్యమం తప్పదన్నారు. ఈ సమావేశంలో ఆయా ఆదివాసి సంఘాల నాయకులు కోట్నాక గణపతి, కుద్మెత విశ్వనాథ్,ఉయిక చందన్‌షావు,ఆత్రం దత్తు, కనక గంగారాం, పంద్రశేకు,ఆత్రం లక్ష్మణ్‌రావు, తదితరులు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

కౌటాల,ప్రభాతవార్త :

మండలంలోని గురుడుపేట, తాటినగర్ గ్రామాల్లో శుక్రవారం పశువైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామాల్లో మేకలు, గొర్రెలకు నులిపురుగుల నివారణ టీకాలు వేశారు. ప్రతీ రైతు వారి యొక్క మూగజీవాలకు తప్పకుండా నులిపురుగుల నివారణ టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమయ్య, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మెరిపెల్లి బ్రహ్మయ్య, సిబ్బంది సందీప్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## అయిల్‌పామ్ మొక్కల సాగుపై అవగాహన

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని పాపన్నపేట్ గ్రామంలో శుక్రవారం ఆయిల్‌పామ్ మొక్కల పెంపకంపై ఏఈఓలు శ్రీధర్, మీనా రైతులకు అవ గాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ లభిస్తుందని అన్నారు. నాలుగేళ్ల వరకు అంతర పంట ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజాడి శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాక్ పిలుపు మేరకు కాగజ్‌నగర్ డివిజన్ విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసి కో కన్వీనర్ ఎమ్మాజి సతీష్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు 2022 మార్చి 31తో వేతన సవరణ గడువు ముగిసినప్పటి యాజమాన్యం వేతన సవరణ చేయకుండా కాలయాపన చేస్తునందున రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 28 వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అయిన యాజమాన్యం స్పందించకుంటే మార్చి 24 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికి యాజమాన్యం స్పందించకుంటే వచ్చే నెల 24వ తేదీన జరిగే విద్యుత్ సౌధా ముందు జరిగే మహాధర్నాలో భవిష్యత్ కార్యాచరణ రాష్ట్ర కమిటి పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, కె. శ్రీనివాస్, శ్రీ రాములు, ప్రతాప్, తిరుపతి, శ్రీనివాస్, శేఖర్; ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.విక్రమ్, వాపిడి అజయ్ అంతర్జాతీయ స్థాయి అండర్ అర్తీ క్రికెట్ పోటీలో రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈనెల 22 నుండి 24 వరకు నేపాల్‌లోని పోఖ్రాన్‌లో నిర్వహించిన 4వ ఇండో-నేపాల్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి పతకం సాధించి పాఠశాలతో పాటు జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అన్ని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్,అజయ్‌ను ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ధాన్యం తూకంలో తరుగుతో రైతులను దోపిడి చేస్తుంది ప్రభుత్వం కాదా..?

**- బిజెపి నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



**మల్యాల, ప్రభాత వార్త:** రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం, రైతులకు అండగా ఉంటున్నామని ప్రభుత్వం చెపుతూనే మరోవైపు రైతులను నట్టేట ముంచుతున్నారని బిజెపి నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. శుక్రవారం ఆయన మల్యాల మండల కేంద్రంలో ప్రజా గోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ లో పాల్గొన్నారు. రైతులు పండించిన ధాన్యం తామే కొనుగోలు కేంద్రాల్లో కొని అండగా నిలుస్తున్నామని, రైతు బంధు వేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు సమయంలో సంచికి రెండు కిలోల నుంచి నాలుగు కిలోల వరకు చొప్పున అడ్డగోలు తరుగు తీస్తుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒక చెత్తో రైతు బంధు 5 వేలు ఇచ్చి, మరోవైపు 25 క్వింటాళ్ళ తరుగుతో 5వేల గుంజుతున్నది నిజం కాదా అని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణ అంటూనే ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి ఇస్తామన్న మాట గతిలేదు. కనీసం పెన్షన్ దారులకు కూడా పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రం కొట్టుమిట్టడుతుందని ఈటల దుయ్యపట్టారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వని ప్రభుత్వం, కేవలం అధికార పార్టీ ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తుందన్నారు. కనీసం సర్పంచులకు, ఎంపిటిసిలకు ఉన్న అధికారాలను కూడా లేకుండా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకే అన్ని అధికారాలను అప్పగించారని విమర్శించారు. గ్రామాల్లో నిధులు లేక సర్పంచులు చేసిన పనులకు బిల్లు రాక కొట్టుమిట్టాడుతున్నారని, కనీసం పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు లేని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రం అందించే 14,15 ఆర్థిక సంఘం నిధుల పైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడిందన్నారు. ధనిక రాష్ట్రం పేరుతో రాష్ట్రంలో నియంతృత్వ ప్రభుత్వం సాగుతుందని ఆరోపించారు. సొంత రాష్ట్రంలో నిరుద్యోగులను విస్మరించి పక్క రాష్ట్రం హర్యానా, పంజాబ్‌కు వెళ్ళి సాయం అందిస్తున్న కేసీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను మరింత పెంచాలని ఆయన ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను నిరుద్యోగులను ప్రజలను మభ్యపెడుతూ మోసపోతున్నారని, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రానున్నదని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసంపై ప్రజలు 10 మందికి కలిసిన చోట చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీకి బిజెపి అంటే వనుకు పుడుతుందని తాము ఇక్కడ అడ్డుకుంటామని ముందస్తు అరెస్టులు చేస్తున్నారని, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా చేసిందేమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, మల్యాల బలవంతపూర్, మేడంపల్లి, ఎంపిటిసిలు రాచర్ల రమేష్, సంఘని రవి, ముదిగంటి అనిత, రాజారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలి

**- డిఎంఎస్ మెకానికల్ సుధీర్ బైసారే**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రమాదాలు జరగకుండా రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రక్షణ చర్యలను తూచా తప్పకుండా పాటించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మెకానికల్ సుధీర్ బైసారే అన్నారు. శుక్రవారం ఓసిపి 3 ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ యాక్సిడెంట్స్, హెచ్ఇఎంఎం యంత్రాల ప్రమాదాలు, మంటలను ఆర్పే పరికరాల వల్ల జరిగే ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికల గురించి సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్ తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, యాక్టింగ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, గని మెనేజర్ డి.రమేష్, రక్షణాధికారి భరత్ కుమార్, కాలరీ ఇంజనీర్ వెంకట్రావ్, ఓసిపి 3 అన్ని సెక్షన్ల ఇన్‌ఛార్జిలు, సూపర్ వైజర్లున్నారు.

# మెట్‌పల్లి మాతశిశు ఆరోగ్యకేంద్రాన్ని వినియోగించుకోవాలి

**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్‌రెడ్డి**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవానికి అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారాని మెట్‌పల్లి మాతశిశు ఆరోగ్యకేంద్రాన్ని వినియోగించుకోవాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎఎన్ఎంలతో, ఆశ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కల్గిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. కెసిఆర్ కిట్ అందజేశారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పిహెచ్‌సిల ఆశవర్కర్, ఎఎన్ఎం, సూపర్‌వైజర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. 102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్.. కుక్కలు

**- కోనరావుపేటలో కుక్కల దాడిలో బాలికకు తీవ్రగాయాలు**
**- భయాందోళనల్లో స్థానికులు**
**- నియంత్రణ చర్యల్లో అధికారులు శూన్యం**





**కోనరావుపేట, ప్రభాతవార్త:** వీధుల్లో కుక్కలు కనిపిస్తే చాలు స్థానికులు భయాందోళనలకు గురిఅవుతున్నారు. రోడ్డెంటా నడావలంటే స్థానికులు జంకుతున్నారు. వాటిని నియంత్రించడంలో అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో చిన్నారి పై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఉదయం పూట ఇంటి ముందు అడుకుంటున్న బొల్లె ఇషాక్-రూపల కూతురైనా చెరిష్మా (4)ఏళ్ల చిన్నారి పై ఒక్కసారిగా కుక్కదాడి చేసి గాయపరిచింది. దీంతో ఆ చిన్నారి కేకలు వేయడంతో గమనించిన తల్లిదండ్రులు స్థానిక ఆస్పత్రికి తీసుకవెళ్లి సేవలందిస్తున్నారు. తల్లిదండ్రులు చూడకపోతే చిన్నారికి ప్రాణానికి అపాయం వచ్చేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన సంఘటన మరువకముందే ఈ కోనరావు పేటలో చిన్నారి పై కుక్క దాడి చేయడంతో తల్లిదండ్రులతో పాటు స్థానికులు భయాందోళనకు గురిఅవుతున్నారు. గతంలో ఇక్కడే ఎంపీటీసీ, రైతు పై కూడా కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. అప్పటి నుంచి వీధి కుక్కలను నియంత్రించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నా దాఖాలు లేవు. అదేవిధంగా ఇటీవల సుద్దాల గ్రామంలో కూడా గొర్రెల మంద పై కుక్కలు దాడి చేసి పదుల సంఖ్యలో చంపేశాయి. గతంలో కూడా ఇదే గ్రామంలో చిన్నారి పై కూడా కుక్కలు దాడి చేశాయి. అయినా వాటి నియంత్రణ కోసం అధికారులు చర్యలు మాత్రం శూన్యం. ఈ కుక్కల బెడద అన్ని గ్రామాల్లో ఉండడంతో చిన్నారులను ఒంటరిగా పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులకు మరింత చేరువుగా మార్కెట్‌కమిటీలు

**- రైతు సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించటానికి మార్కెట్‌కమిటీలు రైతులకు మరింత చేరువగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తాయని రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంథని మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని దీనికి అనుసంధానంగా మార్కెట్ కమిటీలు పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతుధరను అందించటంతో పాటు వారి సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించే విధంగా మార్కెట్ కమిటీలు పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ప్రతి ఎకరానికి సాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిలో భాగంగానే ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేసిందన్నారు. అదేవిధంగా ఎక్కడికక్కడ చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టుడుతూ రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతును రాజును చేసే విధంగా కెసిఆర్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అదేవిధంగా మంథని మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో మంథని ప్రాంత రైతులకు అండగా ఉండేవిధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ మంథని మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు ఎక్కటి అనంతరెడ్డిని నియమించటం తనకు ఎంతో సంతోషకరమన్నారు. సీనియర్లను బిఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందని చెప్పటానికి అనంతరెడ్డి ఎంపిక నిదర్శనమన్నారు. అనంతరెడ్డి అనుభవాన్ని మార్కెట్ కమిటీకి ద్వార రైతులకు సేవలుచేసేవిధంగా చూస్తామన్నారు. గతంలోని పాలకులు మార్కెట్ కమిటీలను ఏనాడు పట్టించుకోలేదని కేవలం వారి స్వార్థం కోసమే పనిచేశారన్నారు. మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిగురించి చర్చజరగాలన్నారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎక్కటి అనంతరెడి అధ్యక్షతవహించగా పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలత, ఎంపిపి కొండ శంకర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు మార్కెట్ కమిటీ డైరక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత జిల్లా మార్కెట్ కమిటీ అధికారి నూతన పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావుతో పాటు మాజీ ఎమ్మెల్యే పొదిలి శోభక్క, మాజీ జెడ్పి ఛైర్‌పర్సన్ తుల ఉమ, బిజెపి నియెజకవర్గ ఇంచార్జీ ముదిగంటి రవీంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, పన్నాల తిరుపతిరెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, పార్టీ నాయకులు పడాల తిరుపతి తదితర పార్టీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పని చేయకుండా పోయిందని, ప్రభుత్వ పాలనా యంత్రాంగం నిర్వీర్యం అయిపోయిందని విమర్శించారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించకుండా, ప్రతిపక్ష పార్టీలే ఉండరాదన్న ధ్యేయంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంకా ఎమ్మెల్యే వేధింపులు భరించలేక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవితో పాటు కౌన్సిల్‌కు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రావణిని బిజెపిలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. తమతో కలిసి పనిచేయాలని శ్రావణిని, ఆమె కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ఈ సందర్భంగా ఈటల రాజేంధర్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రజాప్రతినిధులుగా కాకుండా రైతులను మహిళలను ఉద్యోగులను విద్యార్థులను వేధించడం పాటు కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్‌పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలే తగిన బుద్రవటం చెబుతారని పేర్కొన్నారు.

